జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


సంపుటి 12 సంచిక 241 విశాఖపట్నం | మంగళవారం 18 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఈ నెలాఖరు వరకు కర్ఫ్యూ పొడిగింపు



అమరావతి,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో కర్ఫ్యూను నెలాఖరు వరకూ పొడిగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఫలితాలు రావాలంటే కనీసం నాలుగు వారాలు కర్ఫ్యూ ఉండాలని సీఎం పేర్కొన్నారు. కర్ఫ్యూ విధించి సుమారు 10 రోజులే దాటిందని ఆయన పేర్కొన్నారు. రూరల్ ప్రాంతంలో కేసులు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కరోనా కట్టడి చర్యలపై సీఎం వైఎస్ జగన్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వాలంటీర్లు, ఆశావర్కర్లు, సచివాలయాల వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులు ఎవరైనా చనిపోతే వారి పిల్లలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. వారికి ఆదుకునేలా ఆర్థికసహాయంపై తగిన కార్యాచరణ రూపొందించాలన్నారు. వారి పేరు మీద కొంత మొత్తాన్ని డిపాజిట్ చేసేలా, దానిపై వచ్చే వడ్డీ ప్రతినెలా వారి ఖర్చులకోసం వచ్చేలా ఆలోచనలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# మాటలేనా... చేతల్లేవా..?



న్యూఢిల్లీ, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: భారత్ లో కరోనా వైరస్ వేవ్ ఎక్కువగా ఉంది. అమెరికాను మించిపోయింది. గతంలో ఇతర దేశాలపై ట్రావెల్ బ్యాన్ ను భారత్ విధించింది. సెకండ్ వేవ్ లో మాత్రం భారత్ పై నే అనేక దేశాలు ట్రావెల్ బ్యాన్ విధిస్తున్నాయి. భారత్ లో కరోనా కేసులు ఎక్కువగా ఉండటంలో హాలండ్, బ్రిటన్ వంటి దేశాలు కరోనా పరీక్షలు చేసిన తర్వాతే భారత్ నుంచి వచ్చిన వారిని తమ దేశంలోకి అనుమతిస్తున్నాయి. పధ్నాలుగు రోజులు క్వారంటైన్ లో ఉండేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి.తొలిదశలో భారత్ లాక్ డౌన్ విధించడంతో కేసుల సంఖ్య తక్కువగా ఉంది. 130 కోట్ల జనాభా ఉన్న భారత్ లో కరోనా వైరస్ కట్టడి సాధ్యం కాదని గతంలోనే వైద్య నిపుణులు హెచ్చరించారు. అయితే సెకండ్ వేవ్ తీవ్రంగా ఉన్నా పాలకులు మాత్రం లాక్ డౌన్ దిశగా ఆలోచిచండం లేదు. దేశ ఆర్థిక పరిస్థి?తి పై ఆందోళన చెందుతున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కూడా లాక్ డౌన్ చివరి అస్త్రంగా మాత్రమే ఉపయోగించాలని సూచిస్తుంది.ఇప్పటికే మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్, కేరళ వంటి రాష్ట్రాల్లో రోజురోజుకూ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయి. వైరస్ ను కట్టడి చేసేందుక ఇప్పటికే ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు నైట్ కర్ఫ్యూ, పాక్షిక లాక్ డౌన్ ల దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. అయినా సెకండ్ వేవ్ లో వైరస్ ను నియంత్రించడం సాధ్యం కావడం లేదు. మరో వైపు వ్యాక్సినేషన్ కొరత కూడా తీవ్రంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి.లాక్ డౌన్ ను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ (మిగతా 2లో..)

# ఒంటరి పోరుకు రాహుల్..!



న్యూఢిల్లీ, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టేందుకు రెడీ అయ్యారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు కూడా పూర్తికావడంతో సోనియా గాంధీ సూచనల మేరకు రాహుల్ గాంధీ అధ్యక్ష పదవిని స్వీకరించేందుకు అంగీకరించారు. త్వరలోనే ఆయన అధ్యక్ష పదవిని చేపడతారని తెలుస్తోంది. రాహుల్ గాంధీ అధ్యక్ష పదవిని చేపట్టేందుకు కొన్ని షరతులను విధించినట్లు సమాచారం. పూర్తి స్థాయిలో పార్టీని ప్రక్షాళన చేయాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు. 2019 ఎన్నికల వరకూ ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్న రాహుల్ గాంధీ ఎన్నికల ఫలితాల అనంతరం అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా గాంధీ కొనసాగుతున్నారు. సీనియర్ నేతలు సయితం రాహుల్ గాంధీని అధ్యక్ష పదవి చేపట్టాలని కోరారు. శాశ్వత అధ్యక్షుడు పార్టీకి ఉంటేనే క్షేత్రస్థాయిలో బలంగా ఉంటుందని సూచించారు. అయినా రాహుల్ గాంధీ మాత్రం తొలుత అంగీకరించలేదు.కానీ పార్టీని నడిపించే వారు లేకపోవడం, నాయకత్వం అవసరం కావడంతో రాహుల్ గాంధీ ఎట్టకేలకు సుముఖత వ్యక్తం చేశారంటున్నారు. రాహుల్ గాంధీ 2024 ఎన్నికలకు సమాయత్తమవ్వాలని భావిస్తున్నారు. మధ్యలో వివిధ రాష్ట్రాల ఎన్నికలు ఉన్నప్పటికీ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని నిర్ణయించారు. అన్ని రాష్ట్రాల పర్యటనకు రాహుల్ గాంధీ సమాయత్తమవుతున్నట్లు తెలిసింది.దీంతో పాటు కాంగ్రెస్ కొన్ని ప్రాంతాల్లో మినహా ఎక్కడా పొత్తులు పెట్టుకోకుండా పోటీ చేయాలన్నది కూడా రాహుల్ గాంధీ ఆలోచనగా ఉంది. అనేక రాష్ట్రాల్లో పొత్తుల కారణంగానే కాంగ్రెస్ ఎదగలేకపోతుందని భావిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సయితం ఒంటరిగానే పోటీ చేయనున్నారు. జూన్ నెల నుంచి రాహుల్ గాంధీ రాష్ట్రాల పర్యటనలు ఉంటాయని ఏఐసీసీ ముఖ్యుడొకరు వెల్లడించారు.

## ఆ చిన్నారుల అకౌంట్లలో రూ.10లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్



అమరావతి,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా మహమ్మరి వేగంగా విజృంభిస్తుంది. ఈ మహమ్మరి భారీనా పడ్డ పేద, మధ్య తరగతి కుటుంబాలు చితికిపోతున్నాయి. దీని వల్ల అనేక మంది మృత్యువాత పడుతున్నారు. కోవిడ్ కారణంగా ఒకేసారి తల్లిదండ్రులు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే, ఇలా ఏపీ రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే వారి పిల్లలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు ఏకే సింఘాల్ తెలిపారు. ఆ మేరకు తదుపరి ఉత్తర్వులను రేపు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కోవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల పేరు మీద రూ.10 లక్షలు డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీ ప్రతి నెలా ప్రతి నెలా పిల్లలకు అందజేయనున్నమని సింఘాల్ పేర్కొన్నారు. వారికి 25ఏళ్లు వచ్చేవరకూ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. ఈ పిల్లలకు వారికి 25ఏళ్లు వచ్చిన తర్వాత ఈ డబ్బు విత్‌డ్రా చేసుకునే అవకాశముంటుంది. దీనికోసం ఇప్పటికే జిల్లాల్లో ప్రత్యేక కేంద్రాలను నెలకొల్పిన విషయాన్ని గుర్తుచేశారు.

## ఆరోగ్య శ్రీలో బ్లాక్ ఫంగస్ చికిత్స: ఆళ్ల నాని



విజయవాడ,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ నుంచి కోలుకున్న వారిని బ్లాక్ ఫంగస్ రూపంలో మరో సమస్య వేధిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా దేశ వ్యాప్తంగా ఈ తరహా కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్లాక్ ఫంగస్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని సీఎం జగన్ ఆదేశించినట్లు ఏపీ వైద్యారోగ్య శాఖమంత్రి ఆళ్ల నాని తెలిపారు.ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ.. "బ్లాక్ ఫంగస్ చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని సీఎం జగన్ ఆదేశించారు. కోవిడ్‌తో తల్లిదండ్రులు చనిపోతే వారి పిల్లలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని.. ఆ పిల్లలకు ఆర్థికసహాయంపై కార్యాచరణ రూపొందించాలని అధికారులకు తెలిపారు. ఆస్పత్రుల్లో ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో పకడ్బందీగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నాం" అన్నారు.

## హైదరాబాద్‌కు రఘురామకృష్ణరాజు



గుంటూరు,మే 17, ప్రజాపాలన ప్రతినిధి:ఎంపీ రఘురామ కృష్ణరాజును సీఐడీ అధికారులు గుంటూరు జైలు నుంచి హైదరాబాద్ తరలిస్తున్నారు. వైద్య పరీక్షల కోసం ఆయన్ని సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రికి తీసుకెళుతున్నారు. కాగా, రఘురామకు సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగానే ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొంది. జ్యుడీషియల్ అధికారిని నియమించాలని తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. జ్యుడీషియల్ అధికారి సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని కోర్టు తెలిపింది. వైద్య ఖర్చులను మొత్తం రఘురామకృష్ణరాజే భరించాలని పేర్కొంది. వైద్య పరీక్షలను వీడియోతో చిత్రీకరించాలని సూచించింది. సీల్డ్ కవర్‌లో నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు రఘురామను సికింద్రాబాద్ ఆర్మీ ఆసుపత్రికి తరలిస్తున్నారు.

# అందుబాటులోకి 2డీజీ ఔషధం..

## విడుదల చేసిన కేంద్రమంత్రులు




న్యూఢిల్లీ,మే 17, ప్రజాపాలన ప్రతినిధి:కరోనాపై పోరాడేందుకు భారత రక్షణ సంస్థ డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన 2డీజీ (2-డియాక్సీ డి-గ్లూకోజ్) అందుబాటులోకి వచ్చింది. ఔషధాన్ని సోమవారం ఢిల్లీలో కేంద్ర రక్షణ, ఆరోగ్యశాఖ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, హర్షవర్ధన్ విడుదల చేశారు. మొదట రక్షణ మంత్రి డ్రగ్‌ను విడుదల చేసి ఆరోగ్యశాఖ మంత్రికి అందజేయగా.. డ్రగ్స్‌ను ఢిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియాకు అందజేశారు. పదివేల డోసులను ఢిల్లీలోని పలు ఆసుపత్రులకు పంపిణీ చేయనున్నారు. పొడి రూపంలో రానున్న ఈ ఔషధాన్ని నీటితో కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో వైరస్ ఉన్న కణాల్లోకి చేరి, దాని వృద్ధిని అడ్డుకుంటుందని డీఆర్‌డీఓ వివరించింది. కరోనాకు ఇప్పటి వరకు వ్యాక్సిన్లను మాత్రమే ఇస్తున్న సంగతి తెలిసిందే.అయితే.. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఈ పౌడర్‌ను డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరి సహకారంతో అభివృద్ధి చేసింది. 2డీజీ డ్రగ్‌ను కరోనా రోగులకు అత్యవసర వినియోగానికి ఇటీవల డీసీజీఐ అనుమతి ఇచ్చింది. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ సహకారంతో డీఆర్‌డీఓకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్ (%×చీీహూ%) ఈ డ్రగ్‌ను అభివృద్ధి చేసింది. ఓ మోస్తరు నుంచి తీవ్రమైన కొవిడ్ లక్షణాలున్న వారిలో ఇది సమర్థంగా పనిచేస్తున్నట్లు క్లినికల్ ట్రయల్స్‌లో తేలిందని డీఆర్‌డీఓ పేర్కొంది. కరోనా బాధితులకు ప్రధాన చికిత్స చేస్తూ అదనంగా ఈ డ్రగ్‌ను ఇస్తే వారు వేగంగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించింది.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna
Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676
H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# న్యాయస్థానాల్లో ప్రత్యక్ష ప్రసారాలు మంచా... చెడా..?



సుప్రీం కోర్టు విచారణలను ప్రత్యక్ష ప్రసారం చేసే అంశాలను పరిశీలిస్తున్నామంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ చేసిన వ్యాఖ్యలు న్యాయవాద వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నాయి. పైకి చూస్తే ఇది ఆదర్శంగానే కనిపించవచ్చు. పారదర్శకంగా, ప్రజలందరూ న్యాయస్థానాల పనితీరును తెలుసుకుంటే తప్పేమిటని అనిపించవచ్చు. కానీ లోతుగా తరచి చూస్తే పర్యవసానాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే న్యాయక్రియాశీలత్వం కారణంగా ప్రభుత్వాలు కొంత ఇబ్బందికరమైన పరిస్తితులను చవి చూస్తున్నాయి. అయితే విస్తృతమైన ప్రజాప్రయోజనాల కోణంలో న్యాయస్థానాల తీర్పులను అందరూ స్వాగతిస్తున్నారు. రాజ్యాంగంలో బాధ్యతలు, అధికారాల విషయంలో స్పష్టత ఉంది. చట్టసభలు, ప్రభుత్వం, న్యాయస్థానాలు ఏమేం చేయాలనే అంశాలను వివరంగానే పొందుపరిచారు. అయితే రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యతను, దానికి భాష్యం చెప్పే అధికారాన్ని న్యాయస్థానాలకు అప్పగించారు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం కంటే కూడా ఆధిక్యతను న్యాయస్థానాలు కనబరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎదుటి వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగించే రీతిలో న్యాయ వ్యవహారాల్లో వ్యాఖ్యానిస్తున్నారనే విమర్శలూ ఉన్నాయి. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతలో భాగంగా హైకోర్టు, సుప్రీం కోర్టులు ఎప్పటికప్పుడు ప్రభుత్వాల అనుచిత కార్యక్రమాలను నిలదీస్తుంటాయి. వివిధ కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం పరిధిలోకి వస్తే ప్రజా ప్రభుత్వాలు ప్రతి సందర్భంలోనూ బోనులోకి ఎక్కుతున్న భావన కలుగుతుంది. పైపెచ్చు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు వారికి హీరోయిజం ఆపాదిస్తున్నాయి. అందువల్ల ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులపై సామాజిక మాధ్యమాల్లో విరుచుకుపడేందుకు న్యాయమూర్తుల వ్యాఖ్యలు సాకుగా కనిపిస్తాయి. ఇది వ్యవస్థల పనితీరుకు ప్రతిబంధకంగా మారుతుంది. పైపెచ్చు విచారణల సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు తీర్పును ప్రతిబింబించాలని లేదు. అందువల్ల తుది తీర్పుతో సంబంధం లేకుండా ముందస్తుగానే ప్రత్యర్థులపై దుష్ప్రచారానికి ప్రత్యక్ష ప్రసారాలు దోహదం చేస్తాయి. తీర్పు ఏం చెప్పారనే దానికంటే విచారణే పెద్ద చర్చకు దారి తీస్తుంది. ప్రజా జీవితంలోని వారికి ఇది నష్టం కలిగిస్తుంది. వ్యవస్థల మధ్య సంఘర్షణకూ దారి తీయవచ్చు. అంతిమంగా తీర్పు ఏమి వచ్చిందనేది ముఖ్యం. విచారణలోని అంశాలను ఇష్టారీతిగా ప్రధాన స్రవంతి మీడియా, సోషల్ మీడియా అనువర్తింపచేసుకునే అవకాశం పెరుగుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాను కట్టడి చేయలేని పరిస్తితి. రాజకీయ పార్టీలు న్యాయస్థానాలను ఆసరాగా చేసుకుంటూ పోరాటం చేయడం చాలా కాలంగా చూస్తున్నాం. ప్రభుత్వ, ప్రతిపక్షాలు పరస్పరం కేసులతో ఒకరినొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ప్రజాజీవితంలో తేల్చుకోవాల్సిన అంశాలను సైతం న్యాయవివాదంగా మార్చి కొట్లాడుకోవడం తరచూ చూస్తున్నాం. ప్రత్యక్ష ప్రసారాలు మొదలైతే ఈ వేడి మరింతగా పెరుగుతుంది. తాము చేసిన ఆరోపణలు ప్రజల్లోకి వెళితే చాలనుకుంటాయి రాజకీయ పార్టీలు. అంతిమ తీర్పుపై వాటికి పెద్దగా ఆసక్తి ఉండదు. ఇటువంటి సందర్భాల్లో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కేసుల సంఖ్య మరింతగా పెరిగిపోతుంది.. ఎలాగూ ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది కాబట్టి ఆ మేరకు ప్రత్యర్థికి రాజకీయ నష్టం వాటిల్లితే సంతోషిస్తారు. ఈ తరహా కేసులు పెరిగితే కోర్టులు ప్రజా ప్రయోజనాలను విచారించలేవు. ప్రత్యక్ష ప్రసారం చాలా సున్నితమైన అంశం. తర్వాత న్యాయస్థానమే పునస్సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. దేశంలోని అన్ని వ్యవస్థలను తమకు అనుకూలంగా వాడుకోవాలని చూసే రాజకీయ పార్టీలు, నాయకులు పెరిగిపోయారు. వారి చేతిలో న్యాయస్థానాల ప్రత్యక్ష ప్రసారం దుర్వినియోగానికి గురవుతుంది. ఉన్నత న్యాయస్థానాలలో జడ్జిలు చాలా వరకూ లో ప్రొఫైల్ లో ఉంటారు. తప్పనిసరి అయితే తప్ప పబ్లిక్ కార్యకలాపాల్లో పాల్గొనరు. రాజకీయ నాయకులతో చేతులు కలిపి ఫంక్షన్లలో కనిపించరు. తాము వ్యక్తిగత గోప్యతను కాపాడుకుంటూ, ఎవరికీ అతి చనువు ఇవ్వకుండా ఉండటానికే ప్రాధాన్యతనిస్తారు. ప్రజలకు న్యాయమూర్తుల పేర్లు తెలుస్తాయే తప్ప వారు ఎలా ఉంటారో తెలియదు. ప్రత్యక్ష ప్రసారాలు మొదలైతే వారి వ్యక్తిగత జీవితానికీ స్వేచ్ఛ లేకుండా పోతుంది. న్యాయమూర్తులను వారు విచారించే కేసులను బట్టి అభిమానించే వారు, ద్వేషించేవారుగా వర్గాలు ఏర్పడే అవకాశం ఉంది. ఇది అత్యంత ప్రమాదకరం. తాము ఇచ్చే తీర్పు ప్రభావం ఎలా ఉండబోతుందోనని ముందుగానే ఆలోచించుకోవాల్సిన వాతావరణం ఏర్పడుతుంది. రాజ్యాంగానికి కట్టుబడి మాత్రమే తీర్పులు ఇవ్వాలి.

సమాజంలో ప్రజల కోణం, ప్రభుత్వ కోణం వంటివి న్యాయమూర్తుల దృష్టిలో ప్రధానమైనవి కాకూడదు. న్యాయమూర్తులు ప్రశాంతంగా ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా విచారణలు నిర్వహించాలి. ఒకే కేసుకు సంబంధించి సమాజంలో తీవ్రమైన చర్చ జరుగుతున్నప్పుడు, అందులోనూ అది ప్రత్యక్ష ప్రసారం అవుతుందంటే సహజంగానే ఒత్తిడి పెరిగిపోతుంది. న్యాయమూర్తులు వేరే గ్రహం నుంచి పుట్టుకురారు. వారికి కూడా సహజమైన బలహీనతలు, మానవ సహజమైన కీర్తి కండూతి ఉండక తప్పవు. వీటన్నిటి ప్రభావంతో కేసులోని మెరిట్స్, డీ మెరిట్స్ కంటే అది ప్రజల్లోకి ఎలా వెళుతుందనే అంశానికి ప్రాముఖ్యం పెరిగిపోతుంది. అంతిమ ఫలితం తీర్పు. అది మాత్రమే ఆచరణలోకి వస్తుంది. దానిపైనే దృష్టి పెట్టాలి. పారదర్శకత పేరుతో విచారణ తీరు మొత్తం ప్రజలకు చెప్పాలనుకోవడం అనుచితం. అనవసర ఆదర్శం.

# మాటలేనా... చేతల్లేవా..?

(మొదటి పేజీ తరువాయి)

దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అదే పరిస్థితి కనిపిస్తుంది. వ్యాపార సముదాయాలు బోసిపోయి కన్పిస్తున్నాయి. నిర్మాణ రంగంలోనూ పనులు నిలిచిపోయాయి. ఉపాధి కార్మికులు తిరిగి తమ సొంత ఊళ్లకు చేరుకునే ప్రయత్నంలో ఉన్నారు. అయినా భారత్ ప్రభుత్వం మాత్రం సెకండ్ వేవ్ సమయంలో ఎలాంటి ప్యాకేజీలు ప్రకటించలేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. మోదీ మాటలు తప్ప చేతల్లో ఏమీ కన్పించడం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# వ్యూహాలతో అఖిలేష్ రెడీ



లక్నో, మే 17, :మజ్ వాదీ పార్టీ అఖిలేష్ యాదవ్ వచ్చే ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. ఉత్తర్ ప్రదేశ్ లో ఈసారి గెలుపు దిశగా పార్టీని నడిపించాలని ప్రయత్నిస్తున్నారు. అయితే ఆయన చేద్దామనుకున్న సైకిల్ యాత్రకు కరోనా కారణంగా బ్రేకులు పడ్డాయి. దీంతో పాటు ఆయన కూడా కరోనా బారిన పడ్డారు. కరోనా నుంచి కోలుకున్న తర్వాత అఖిలేష్ యాదవ్ జిల్లాల పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అఖిలేష్ యాదవ్ కు 2022లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. మొత్తం 492 అసెంబ్లీ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్ లో అఖిలేష్ యాదవ్ చిన్నా చితకా పార్టీలతో తప్ప పెద్ద పార్టీలతో పొత్తుకు సుముఖంగా లేరు. ఇప్పటికే బీఎస్పీ తాను ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించింది. గత ఎన్నికల్లో చవిచూసిన అనుభవంతో అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ ను కూడా దరిచేర్చుకోని పరిస్థితి.ఈ పోటీ మధ్య తన పార్టీ విజయం ఖాయమని అఖిలేష్ యాదవ్ భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకోవడమే ఆయన ముందున్న ప్రధాన కర్తవ్యం. అందుకోసమే త్వరలో జిల్లాల వారీగా నేతలతో సమావేశమై నియోజకవర్గాల వారీగా సమీక్ష చేయనున్నారని తెలిసింది. అన్ని పార్టీలను దృష్టిలో పెట్టుకుని ఈసారి అఖిలేష్ యాదవ్ అభ్యర్థులను ఎంపిక చేస్తారంటున్నారు.. మరోవైపు సొంత బాబాయి శివపాల్ యాదవ్ ను కూడా కలుపుకుని పోయే ప్రయత్నంలో అఖిలేష్ యాదవ్ ఉన్నారు. ఆయన పార్టీని సమాజ్ వాదీ పార్టీలో విలీనం చేయడమా? లేక ఆయనకు కొన్ని స్థానాలు కేటాయించడమా? అన్నదే డిసైడ్ కావాల్సి ఉంది. సమాజ్ వాదీ కి బలమైన యాదవ సామాజికవర్గంలో చీలిక రాకుండా అఖిలేష్ యాదవ్ బాబాయితో సంప్రదింపులు మొదలుపెట్టారని తెలిసింది. ఆయన కూడా సుముఖంగా ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద అఖిలేష్ యాదవ్ కు ఈసారి జరగబోయే ఎన్నికలు ప్రతిష్టాత్మకమనే చెప్పాలి.

# టీడీపీలో షష్టిపూర్తి బ్యాచ్ కు రామ్..రామ్..

గుంటూరు, మే 17, :తెలుగుదేశం పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని చంద్రబాబు కీలకమైన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. దానికి కారణం ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు తాజాగా చేసిన వీడియో కామెంట్స్ అని తెలుస్తోంది. అచ్చెన్నాయుడు తిరుపతి హ్యాటలో లోకేష్ మీద చేసిన కామెంట్స్ టీడీపీలో అగ్గి పుట్టించాయి. ఒక విధంగా అది అచ్చెన్నాయుడు గొంతు మాత్రమే కాదు పార్టీలో మొత్తం సీనియర్ల భావన అలా ఉంది అంటున్నారు. దాంతో చంద్రబాబు తొందరలోనే కఠిన చర్యల దిశగా సాగుతారని అంటున్నారు. టీడీపీలో ఎన్నడూ చూడని సంచలన నిర్ణయాలు కూడా ఉంటాయని చెబుతున్నారు.పార్టీలో ఎన్టీయార్ టైమ్ లో చేరి ఇప్పటికీ సీటు వదలకుండా రాజకీయాల్లో కొనసాగుతున్న సీనియర్లే లోకేష్ ని వక్కా జూనియర్ గా చూస్తున్నారు అన్నది టీడీపీ అధినాయకత్వం భావన. వారు పూర్తిగా అవుట్ డేటెడ్ అయిపోయినా పార్టీలో ఉంటూ పెద్ద మర్యాదను కోరుకుంటున్నారని కూడా విమర్శలు ఉన్నాయి. సీనియర్లకు లోకేష్ ఎపుడూ కళ్ల ముందు చిన్న వాడిగానే కనిపిస్తాడు అన్న మాట కూడా ఉంది. దాంతో ఆయన ఇపుడు పార్టీని లీడ్ చేస్తున్నా కూడా వారు అసలు ఖాతరు చేయడంలేదని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏకంగా సీనియర్లనే పార్టీకి దూరంగా పెడితే మొత్తం వ్యవహారం కొలిక్కి వస్తుంది అన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారని అంటున్నారు.జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఎదుర్కొంటున్న సమస్యనే టీడీపీ కూడా ఇపుడు ఎదుర్కొంటోంది. రాహుల్ గాంధీ వృద్ధ నాయకులను వద్దు అనుకుంటున్నారు. కానీ వారు సోనియా గాంధీ చుట్టూ చేరి పార్టీని తమకు తోచిన విధంగా మూస పద్ధతిలో నడపాలని అనుకుంటున్నారు. దాంతో పాటు రాహుల్ గాంధీని ఏ పనీ చేయనీయకుండా సీనియర్లు అడ్డుపుల్లలు వేస్తున్నారు అని కూడా చెబుతారు. ఈ నేపథ్యంలో యంగ్ బ్లడ్ తో పార్టీని నింపాలని చాలా కాలంగా రాహుల్ ప్రయత్నం చేస్తున్న సంగతి విధితమే. ఇపుడు అదే తీరున కొత్త వారిని యువతరాన్ని పార్టీలో కీలకమైన స్థానాలలో పెడితే ఆటోమెటిక్ గా లోకేష్ కి పూర్తి ఆధిపత్యం వస్తుంది అని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు అంటున్నారు.ఇక్కడ జగన్ ఫార్ములాను కూడా చంద్రబాబు అనుసరిస్తారు అంటున్నారు. ఊరూ పేరు లేని వారిని, కొత్త వారినీ తెచ్చి కీలకమైన పదవులు ఇస్తే వారు విధేయతతో పాటు పట్టుదలతో కసితో పనిచేస్తారని, పార్టీ పటిష్టం కావడానికి అది బాగా ఉపయోగపడుతుంది అని కూడా లెక్కలు వేస్తున్నారుట. తిరుపతి ఉప ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని చంద్రబాబు టోటల్ టీడీపీలో కొత్త నెత్తురు ఎక్కించే ప్రయత్నం చేస్తారని టాక్. మొత్తానికి అచ్చెన్న నోరు జారిన ఫలితంగా టీడీపీకి షష్టి పూర్తి బ్యాచ్ తమ్ముళ్ళు పూర్తిగా తిలోదకాలు ఇవ్వాల్సి ఉంటుందని పసుపు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

లోకేష్ కు వైస్ ప్రెసిడెంట్

మరో వైపు టీడీపీకి రెండు ఘటనలు మరింత వేదన కలిగిస్తున్నాయని అంటున్నారు పరిశీలకులు. ఎక్కడికక్కడ కేడర్ కోల్పోవడం పెద్ద సమస్య అయితే.. ఉన్న సీనియర్లు.. అంటే.. దాదాపు 30 ఏళ్లుగా పార్టీలో ఉన్నవారు.. గతంలో చక్రాలు తిప్పిన వారు ఇప్పుడు తమ దారి తాము చూసుకునేందుకు రెడీ అవుతుండడం మరో పెద్ద వివాదంగా మారింది. "మా స్థాయి వేరు. వేం చేసే రాజకీయాలు వేరు" అని వారు నర్మగర్భంగా చెప్పుకొస్తున్నారు. అంటే.. టీడీపీలో త్వరలోనే కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి లోకేష్‌ను నామినేట్ చేసేందుకు.. చంద్రబాబు పావులు కదుపుతున్నారని.. తెలుస్తున్న తరుణంలో సీనియర్లు తిరుగుబాటు బావుటా ఎగరేసేందుకు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఈ విషయం ఆనోటా.. ఈనోటా.. చంద్రబాబుకు చేరిపోయింది. ఆయన కూడా క్షేత్రస్థాయిలో పరిస్థితిని గమనించారు. పలు నివేదికలు తెప్పించుకున్నారు. ఇప్పుడున్న సీనియర్లలో చాలా మంది అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొందరికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారనే వారు.. కొందరు మాత్రమే చంద్రబాబు వెంట ఉన్నారనేవారు.. ఇలా అనేక రూపాల్లో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అయితే.. చంద్రబాబు నాయకత్వాన్ని మాత్రమే వీరు కోరుకుంటున్నారు. ఇలాంటి సమయంలోప్రత్యేకంగా జాతీయ ఉపాధ్యక్ష కొలువు (ఇప్పటి వరకు లేదు) సృష్టించి.. తన బాధ్యతల్లో కొన్నింటిని లోకేష్‌కు అప్పగించేలా చంద్రబాబు అడుగులు వేస్తున్నది మాత్రం వాస్తవం.దీనికిగాను వచ్చే నెలలో నిర్వహించే.. మహానాడును వేదికగా చేసుకున్నారని కూడా అంటున్నారు. అంటే.. ఇప్పటి వరకు నెంబర్ 2 లేదా 3గా ఉన్న లోకేష్‌కు అప్పుడు మెజారిటీ బాధ్యతలు, అధికారాలు కూడా దక్కుతాయి. దీనిని సీనియర్లు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే తమ దారి తాము చూసుకుంటామని.. కుదిరితే.. కాంగ్రెస్ లేదంటే.. బీజేపీ ఎలానూ ఉందని.. వారు అనేస్తున్నారు. ఎక్కువ మంది చూపు బీజేపీవైపు ఉన్నట్టు తెలుస్తోంది.అయితే.. సీనియర్లే ఇప్పటి వరకు పార్టీకి అండగా ఉన్నారని భావిస్తున్న చంద్రబాబు వీరిని పార్టీ మారకుండా.. పార్టీలోనే కొనసాగించేలా.. అదే సమయంలో తన కుమారుడి విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని కూడా అమలు చేసుకునేలా బుజ్జగించాలని బాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరి మహానాడు విషయానికి వచ్చే సరికి ఏం చేస్తారో చూడాలి. ఏదేమైనా.. ఈ దఫా మహానాడులో లోకేష్ కీలకం కానున్నారనేది వాస్తవం అని అత్యంత విశ్వసనీయ వర్గాలే మీడియాకు చెబుతుండడం గమనార్హం.

# భగ్గుమంటున్న నెల్లూరు పెద్ద రెడ్లు

నెల్లూరు, మే 17, :తెలుగు రాజకీయాల్లో రెడ్ల ప్రాబల్యం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నాలుగైదు దశాబ్దాలుగా రెడ్డి నేతలు అనేక పార్టీల్లో పాతకు పోయారు. గతంలో కాంగ్రెస్‌ను అక్కున చేర్చుకున్న రెడ్లు ఇప్పుడు వైసీపీని తమ సొంత పార్టీగా భావిస్తున్నారు. జగన్‌ను సీఎంను చేసుకునేందుకు నెల్లూరు, సీమ రెడ్లు పదేళ్లుగా ఎంతో కష్టపడిన మాట వాస్తవం. ఎంతో మంది రెడ్డి నేతలు కాంగ్రెస్, టీడీపీ నుంచి బయటకు వచ్చి మరి వైసీపీలో చేరారు. ఏడెనిమిదేళ్ల కష్టానికి ఫలితం దక్కడంతో పాటు జగన్ సీఎం అయ్యారు. వాళ్లంతా రెండు, మూడు సార్లు ఎమ్మెల్యేలు అయ్యారు. అయితే వీరి ఆనందం పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరేడు నెలలకే ఆవిరైపోయింది. ఏదో చేద్దాం.. ఏదో సాధిద్దాం.. ఏదో మంచి పదవి పొందేద్దాం అని ఆశపడ్డ వీరి ఆశలు అడియాసలు అయ్యాయి. పార్టీలో ఎంతో సీనియర్లుగా ఉన్నా..వీరికి ప్రత్యేక గుర్తింపు లేదు. ఇంకా చెప్పాలంటే వీరికంటే జూనియర్లు.. సబ్ జూనియర్లు పదవులు కొట్టేస్తున్నా ఈ రెడ్డి నేతల బాధలు పట్టించుకునే వారే లేరు. అదేమని ప్రశ్నించినా.. నెత్తి నోరు మొత్తుకుని సీనియార్టీ గురించి చెప్పుకున్నా పార్టీ మనదే కాదా ?మనకు అడ్డేముందని చెపుతున్నారే తప్ప రెడ్డి నేతలకు పదవులు లేవు.. పనులు లేవు.. గుర్తింపు లేదు. పైకి మాటగా చెప్పుకోవడానికి.. ఊరడింపుకు మాత్రమే అంతా మనవే అంటున్నారట. ఇక మిగిలిన రెడ్లు వేరు.. నెల్లూరు జిల్లా రెడ్లు వేరు. వీరికి ఏ పార్టీ ఉన్నా పెత్తనం ఉండాలి.ప్రస్తుతం నెల్లూరు ఎంపీతో పాటు రిజర్వ్డ్ నియోజకవర్గాలు, మంత్రి అనిల్‌ను వదిలేస్తే అన్ని నియోజకవర్గాల్లోనూ రెడ్డి ఎమ్మెల్యేలే ఉన్నారు. వీరంతా సీనియర్లే. అయితే జిల్లాలో వీరిని కాదని బీసీ వర్గానికి చెందిన మంత్రి అనిల్ పెత్తనం నడుస్తోంది. పైగా జగన్ దగ్గర అనిల్‌కు మంచి మార్కులు ఉన్నాయి. ఎన్నిసార్లు ఈ రెడ్డి నేతలు మొర పెట్టుకున్నా జగన్ మాత్రం అనిల్‌కే భుజం కాస్తూ వచ్చారు. దీంతో వీరంతా రగులుతూ టైం కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా తిరుపతి ఉప ఎన్నిక బాధ్యతలను జగన్ పెద్దిరెడ్డి, అనిల్‌కు పూర్తిగా అప్పగించేశారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోకి జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. వీటిల్లో గూడూరు సూళ్లూరుపేట తప్ప.. వెంకటగిరి సర్వేపల్లి జనరల్ నియోజకవర్గాలు. ఈ రెండు ఎస్సీ నియోజకవర్గాల్లోనూ రెడ్డి సామాజిక వర్గం ఆధిపత్యమే కొనసాగుతోంది. ఈ క్రమంలోనే నెల్లూరు రెడ్డి ప్రజా ప్రతినిధులతో పాటు పెద్దారెడ్డి సంఘం నేతలు అందరూ వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ తిరుపతి ఉప ఎన్నికల వేళ పార్టీలో సెగలు రేపుతున్నారు. వీరి అసమ్మతి ఉప ఎన్నిక వేళ ఎక్కడ పార్టీ కొంప ముంచుతుందో అని గ్రహించిన అధిష్టానం? ఉప ఎన్నిక తర్వాత నామినేటెడ్ పదవులు ఇస్తామని చెపుతున్నా వారు నమ్మడం లేదట. మరి వీరి అసమ్మతి పార్టీలో ఎలాంటి ప్రకంపనలు రేపుతుందో ? ఫలితాల తర్వాత చూడాలి.

# వేటుకు వేళాయెరా...?

బెంగళూర్, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్ప పై అసంతృప్తి మరింత పెరగనుంది. ఎన్నికల ఫలితాలు వెలువడటంతో అసంతృప్త నేతలందరూ ఢిల్లీకి వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. యడ్యూరప్ప ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని బీజేపీలోని ఒక వర్గం తీవ్రంగానే ప్రయత్నాలు చేస్తుంది. ముఖ్యంగా బీజేపీ సీనియర్ నేత బసవగౌడ యత్నాల్ వంటి నేతలు మే 2వ తేదీ తర్వాత ముఖ్యమంత్రి పదవి నుంచి యడ్యూరప్ప దిగిపోక తప్పదని చెబుతున్నారు. తాను కూడా సీఎం రేసులో ఉన్నట్లు ప్రకటించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడటంతో ఇక కేంద్ర నాయకత్వం కూడా కర్ణాటకపై దృష్టి పెట్టనుందని చెబుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ యడ్యూరప్పను కొనసాగిస్తే మరోసారి అధికారంలోకి రావడం కష్టమేనని బీజేపీ కేద్ర నాయకత్వం కూడా భావిస్తుంది. ఇప్పటికే అనేక విషయాల్లో యడ్యూరప్పను పట్టించుకోలేదు. కర్ణాటకలో రాజ్యసభ సభ్యుల ఎంపిక నుంచి ఉప ఎన్నికల్లో అభ్యర్థుల సెలక్షన్ వరకూ ఆయన ప్రమేయం లేకుండానే జరిగిపోయింది.అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా యడ్యూరప్ప అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. దాదాపు యాభై మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మంత్రుల్లో కూడా కొందరు యడ్యూరప్ప తీరును బహిరంగంగానే తప్పుపడుతున్నారు. ఏకంగా ఒక మంత్రి గవర్నర్ కే ఫిర్యాదు చేశారు. తమ శాఖల్లో తమకు తెలియకుండానే యడ్యూ?రప్ప నిధులను విడుదల చేశారని, నిర్ణయాలు తీసుకుంటున్నారని మంత్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మరో వైపు యడ్యూరప్ప కుమారుడుపై కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఈ మూడేళ్లను యడ్యూరప్పను ముఖ్యమంత్రిగా కొనసాగిస్తే పార్టీ మరింత డ్యామేజీ అవుతుందని పార్టీ కేంద్ర నాయకత్వం కూడా భావిస్తుంది. అందుకే యడ్యూరప్పను ఢిల్లీకి పిలిపించి సామరస్య పూర్వకంగానే పక్కకు తప్పుకునేలా చేస్తారన్న టాక్ బలంగా ఉంది. యడ్యూరప్ప మాత్రం చివరి అవకాశాన్ని తనకు వదిలేయాలని కోరుతున్నారు. మరి కొద్దిరోజుల్లో యడ్యూరప్ప భవితవ్యం .

# ప్రవేట్ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఆదుకోవాలి:నవ్యాంధ్ర అసోసియేషన్

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు జీతాలు ప్రైవేటు యాజమాన్యాలు చెల్లింపు చేసేలా చూడాలి

విజయవాడ,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రైవేటు ఉపాధ్యాయులను ప్రభుత్వం ఆదుకోవాలి,ప్రైవేట్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపు జరిగేలా చూడాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కరణం హరికృష్ణ ,మాగంటి శ్రీనివాసరావు ,అదనపు ప్రధాన కార్యదర్శి గుత్తి ప్రేమ్ నాథ్ రెడ్డి పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మరియు సంచాలకుల వారిని లేఖ ద్వారా కోరారు . ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు లక్షా యాభై వేల మంది ప్రైవేటు ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు .రెండు మాసాలుగా జీతాలు లేక వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. జీవో నెంబర్ 1 ప్రకారం ప్రైవేట్ పాటశాలల యాజమాన్యం తమకు ఫీజుల ద్వారా వచ్చే ఆదాయంలో 50% ఆ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఇవ్వాలనే నిబంధన ఉల్లంఘున జరుగుతోందని మీ దృష్టికి తీసుకు వస్తున్నామన్నారు. కరోనా మహమ్మారి వలన దాదాపు అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులను తొలిగించి కొంత మంది ఉపాధ్యాయుల ద్వారా ఆన్లైన్ క్లాస్ లు కొనసాగిస్తూ విద్యార్థుల వద్దనుండి మొత్తం ఫీజు వసూలు చేశారు. కరోనా సెకండ్ వేవ్ వలన ఈ సంవత్సరం కూడా ఆలస్యంగా పాటశాల లు ప్రారంభం అయ్యే అవకాశం ఉండటం చేత పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం మానేశారు అని తెలిపారు . జీవో నెంబర్ 1, జీవో నెంబర్ 28, ఆర్టిఏ యాక్ట్ లు సూచించిన విధంగా ప్రవేట్ ఉపాధ్యాయులకు జీతాలు నెల నెలా అందేలా చర్యలు తీసుకోవాలి అని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ పక్షాన కోరుతున్నామన్నారు .

ఏ పాఠశాలలో అయితే విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు కాలేదని సహేతుక కారణం చూపుతాయో ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు నెలవారీ జీతాలు ప్రభుత్వమే చెల్లించి ఆయా పాఠశాలల నుండి తిరిగి పొందేలా తగు మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతున్నామని వివరించారు. పాఠశాల యూ డైస్ ఆధారంగా ఆ పాట శాల లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో, ఎంత మంది ఉపాధ్యాయులను నియమించారో. అవి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో మండల విద్యాశాఖ అధికారులతో పర్యవేక్షించాలని కోరుతున్నామనీ తెలిపారు. అదే విధంగా ప్రైవేటు ఉపాధ్యాయుల నెల నెల జీతాలు పర్యవేక్షణ బాధ్యతలను కూడా ఆయా మండల స్థాయి అధికారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## జగద్గురు శంకరచార్యులు కు ప్రత్యేక అభిషేకాలు



ఒంగోలు వేం 17, ప్రజాపాలన ప్రతినిధి: వైశాఖ శుద్ధ పంచమి, ఆదిశంకరులవారు పుణ్యదినం సోమవారం నాడు జగద్గురువు శంకర జయంతి సందర్భం గా, ఒంగోలు లోని రంగారాయుడు చెరువు దగ్గర ఉన్న,శ్రీ శ్రీ శ్రీ ఆది శంకరాచార్యుల వారి విగ్రహానికి, ఉదయం అర్చక స్వాములు, రాము శర్మ, రాజేష్ భట్టాచార్య. జగద్గురు కి పంచామృత అభిషేకము, శంకరాచార్యుల వారి, అష్టోత్తరం పూజ కైంకర్యాలు పూర్తి చేసి జగద్గురు ని చక్కగా అలంకారం చేశారు. అర్చక స్వాములు మాట్లాడుతూ సమాజములో అస్తవ్యస్తత ఏర్పడినప్పుడు, ధర్మానికి హాని కలిగినప్పుడు, దాన్ని తిరిగి సన్మార్గంలో పెట్టడానికి భగవంతుడే అవతరిస్తాడు. అని భారతీయుల విశ్వాసం అది సత్య సమ్మతమైనని శంకరుల పుట్టుక రుజువు సామాన్య మానవులకు ఎవరికీ సాధ్యం కాని అద్భుత కృత్యాలెన్నో జగద్గురువులు చేసి చూపించారు. అన్యమతాల వారి పట్ల మన సాంస్కృతిక జీవన విధానానికి భంగం ఏర్పడిన దశలో అజ్ఞానాంధకారం అలుముకున్న ప్రమాదకర పరిస్థితుల్లో మన పవిత్ర భారతదేశంలో అవతరించి వెలుగు నింపిన హైందవ సూర్యుడు శ్రీ శ్రీ శ్రీ ఆది శంకరాచార్యులు. భారతదేశం నలువైపులా అనేక పీఠాల నెలకొల్పారు అని అర్చక స్వాములు ఈ సందర్భం గా తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి కొవిడ్ నియమాలను పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని అర్చక స్వాములు ఏకాంతంగా నిర్వహించారు.

# లారీ డ్రైవర్లను కరోనా ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా గుర్తించాలి

## రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు



రాజుపాలెం, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: "బతికుంటే బలుసాకు తినయినా బ్రతకొచ్చు'' అని తెలంగాణ ముఖ్యమంత్రి గారు అన్నది నిజం. బ్రతకడానికి బిర్యానీలే అక్కరలేదు. డ్రైవర్లు డ్యూటీలు చేయకున్నా ప్రస్తుత పరిస్థితులల్లో రేషన్ కార్డు మీద దొరికే(కూపన్) బియ్యాన్ని ఉడికించుకుని గంజినీళ్ళల్లో ఉప్పు వేసుకుని కలుపుకుని తిని అయినా బ్రతకొచ్చు. కానీ కరోనా విలయతాండవం చేస్తున్న ప్రస్తుత పరిస్థితులల్లో సైతం ధాన్యం కొనుగోళ్లు చేయవలసిన, మరో సీజనుకు సరిపడా ఎరువులను, విత్తనాలను సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి అందుకనుగుణంగా లాక్ డౌన్ నుండి ట్రాన్స్ పోర్టు(రవాణా)కు వెసులుబాటు కల్పించింది.ప్రస్తుతం ప్రాణ భీతితో లారీ డ్రైవర్లు డ్యూటీలు చేయకుండా ఇంట్లో కూర్చుంటే ఇటు రాష్ట్రంలో అటు దేశంలో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి జనజీవనం అస్తవ్యస్తంగా మారుతుంది.కాబట్టి లారీ డ్రైవర్లు వారి సంపాదన కోసం కాకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి సైతం ప్రభుత్వం కోసం, ప్రజలకోసం తమ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.డ్యూటీ రీత్యా వివిధ దూర ప్రదేశాలకు తిరుగుతూ ధాన్యాన్ని, ఎరువులను, పెట్రోలును, డీజిలును, గ్యాసును, నిత్యావసర వస్తువులను తదితర ప్రజా జీవనానికి కావలసిన సరుకులను చేరవేస్తూ లోడింగ్ అన్ లోడింగ్ సమయాలలో అనేకమంది హమాలీలతో(వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన హమాలీలతో సహా)కలసి పని చేయడం వల్ల, ఆర్థిక నగదు లావాదేవీల వల్ల, ట్రాన్స్ పోర్టుకు సంబంధించిన పేపర్లను ఇచ్చి పుచ్చుకోవడం ద్వారా ఇలా అనేక రకాలుగా డ్రైవర్లు కరోనా బారినపడే ప్రమాదం ఉంది.అలా విధినిర్వహణలో కరోనా బారినపడిన డ్రైవర్ వల్ల అతని కుటుంబ సభ్యులందరికీ కూడా కరోనా సోకే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంది.అయినా సరే.. భయపడకుండా తమ ప్రాణాలకు తెగించి తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న లారీ డ్రైవర్లను లికరోనా వారియర్స్‌లి గా గుర్తించి ప్రతీ లారీ డ్రైవరుకు కరోనా రిస్క్ అలవెన్సును ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి.తమ ప్రాణాలను పణంగా పెట్టి, తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను రిస్కులో పెట్టి సామాజిక బాధ్యతతో డ్యూటీలు చేస్తున్న లారీ డ్రైవర్లకు గానీ, వారి కుటుంబ సభ్యులకు గానీ కరోనా సోకినట్లయితే ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా కరోనా చికిత్సను అందించాలి.దురదృష్టవశాత్తు కరోనా సోకి లారీ డ్రైవరు మరణిస్తే అతని కుటుంబ సభ్యులకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం మానవతాధృక్పథంతో అందించాలి.

# తగ్గు ముఖం పట్టిన కరోనా పాజిటివిటీ రేటు

**'నిన్నటితో పోలిస్తే 8 పర్సెంటేజీ పాయింట్లు తగ్గుదల'**
**'ఒకే రోజు కరోనా నుంచి కోలుకున్న 2025 మంది డిశ్చార్జ్'**
**జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు**

అనంతపురము,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ఒక్క రోజులో జిల్లాలో కరోనా పాజిటివిటీ రేటు బాగా తగ్గిందని జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు ఓ ప్రకటనలో తెలిపారు. రోజువారీ గణాంకాల ప్రకారం నిన్నటితో పోలిస్తే నేడు పాజిటివిటీ రేటులో 8 పర్సెంటేజీ పాయింట్ల తగ్గుదల కనిపించిందన్నారు. ఆర్టీపీసీఆర్ పరీక్షలలో 5 పర్సెంటేజీ పాయింట్లు, మొత్తంగా అన్ని రకాల పరీక్షలలో 8 పర్సెంటేజీ పాయింట్లు పాజిటివిటీ రేటు తగ్గిందన్నారు. నిన్న 45 శాతం పాజిటివిటీ రేటుతో టెస్టు నిర్వహించిన ప్రతి వంద మందిలో 45 మంది పాజిటివ్ గా తేలారని, నేడు వందలో 37 మంది మాత్రమే పాజిటివ్ గా నిర్ధారణ అయ్యారన్నారు. 37.67 శాతం పాజిటివిటీ రేటుతో 2094 మందికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందన్నారు. అదే సమయంలో పాజిటివ్ కేసులతో సమానంగా కరోనా నుంచి కోలుకున్న 2025 మంది బాధితులను ఆసుపత్రులు, కోవిడ్ కేర్ కేంద్రాల నుంచి డిశ్చార్జ్ చేశామన్నారు. కోవిడ్ పాజిటివ్ గా తేలిన వారితో సమానంగా కోవిడ్ బాధితుల డిశ్చార్జ్ ఉండటం సానుకూలాంశామన్నారు. రానున్న రోజుల్లో పాజిటివిటీ రేటు మరింత తగ్గించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో తాడిపత్రి, అనంతపురము పట్టణాలలో తాత్కాలిక ఆసుపత్రులు ఏర్పాటు చేసి 800 ఆక్సిజన్ పడకలు అదనంగా ఏర్పాటు చేయనున్నామని.. పడకల సంఖ్య పెరగనుండటం, అదే సమయంలో పాజిటివిటీ రేటు కూడా తగ్గుముఖం పట్టడం శుభపరిణామమన్నారు.

# కరోనా బాధితులకు 10 ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ అందజేత



- ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అభ్యర్థన మేరకు దానం
- నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి గ్రీన్ కో సంస్థ వారు విరాళం
- దాతల సాయంతో మరిన్ని ఏర్పాట్లు చేస్తాం - ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు





నరసరావుపేట, వే 17, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా బాధితులకు చికిత్స అందిస్తున్న ఆస్పత్రులను నిరంతరం పర్యవేక్షిస్తూ.. మెరుగైన వసతులు ఏర్పాటు జరిగేలా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు చొరవ చూపుతున్నారు. ఆయా ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాల కల్పన జరిగేలా, ఆక్సిజన్ కొరత తీరేలా, సిబ్బంది నియామకాలు జరిగేలా అధికారులతో సంప్రదింపులు చేస్తున్నారు. ఈ ఆపద కాలంలో సహృదయంతో చేతనైన సాయాలు చేయాలన్న ఎంపీ అభ్యర్థన మేరకు దాతలు ముందుకు వస్తున్నారు. ఎంపీ అభ్యర్థన మేరకు గ్రీన్ కో సంస్థ వారు కరోనా బాధితులకు 10 ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ అందజేశారు. గ్రీన్ కో సంస్థకు చెందిన చలమలశెట్టి అనిల్, సహచరులు సుమారు రూ.15లక్షల వ్యయంతో వీటిని నరసరావుపేట, లింగంగుంట్ల లోని ఏరియా వైద్యశాలకు అందించారు. వీటిని సోమవారం ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే గోపి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సబ్ - కలెక్టర్ శ్రీవాస్ నపూర్ ఆస్పత్రి సిబ్బందికి అందజేశారు. వాటి పని తీరును ఎంపీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణ దేవారాయలు మాట్లాడుతూ.. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో కరోనా ఆస్పత్రుల్లో సౌకర్యాలు, మెడిసిన్ కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సుమారు 200పైగా బెడ్ల తో కరోనా బాధితులకు చికిత్స అందిస్తున్న ఈ ఆస్పత్రికి సిబ్బంది చాలా అవసరం. మా అభ్యర్థన మేరకు గుర్తింపు ఉన్న వైద్యులు ఈ ఆస్పత్రిలో సేవలు అందిస్తున్నారు. వారికి ఎంపీ అభినందనలు తెలిపారు. మరిన్ని ఏర్పాట్లు చేయుటకు దాతలను కోరామని, వారు కూడా సాయాలు చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రెండు, మూడు రోజుల్లో లింగంగుంట్లలో మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

# ఉచితంగా "హైపర్ టెన్షన్ (రక్తపోటు) మందుల పంపిణీ



బెల్లంకొండ,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ఆయుష్ వైద్యశాల నందు మే 17 వ తేదీన ( హైపర్ టెన్షన్) రక్తపోటు సందర్భంగా వచ్చిన రోగులకు (బి.పి) ఇతర రత్న పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయుష్ డాక్టర్ శ్రీనివాన్ మాట్లాడుతూ మన గుండె పని చెయ్యాలి కాని ప్రయాస పడుతూ పని చెయ్యకూడదు రక్త పోటు అనేది గుండె ఎంత కష్టపడి పనిచేస్తున్నాదో సూచిస్తుంది రక్తనాళాల్లో ఉరకలు పరుగులు తీస్తూ ప్రవహిస్తూన్న రక్తం అలల మాదిరి ప్రవహిస్తుంది ఇలా పారుతున్న రక్తం రక్తనాళల గోడల మీద ఒత్తిడి పెడుతోంది ఈ ఒత్తిడి గుండెకి దగ్గరగా ఉన్నప్పుడు ఎక్కువగా ఉండి దూరం వెళుతూన్న కొద్దీ క్రమేపీ తగ్గి కేశనాళికల దగ్గర నెమ్మదిగా ప్రవహించి ఆఖరున సిరలలో ప్రవేశించి నీరసించి కండరాల సహాయంతో మళ్ళా గుండె కు చేరుకుంటుంది కనుక శరీరం అంతటా పోటు ఒకేలా ఉండదు. వైద్యులు 'రక్తపు పోటు' అన్నప్పుడు ధమనులలో ఉన్న పీడనాన్ని కొలుస్తారు శరీరం అంతా ఈ పీడనం ఒకేలా ఉండదు కనుక సాధారణంగా జబ్బ మీద కొలుస్తారు ఈ పోటు వేళని బట్టి అప్పటి వరకు పడ్డ ప్రయాసని బట్టి మనస్సులో ఉండే ఆరాటాన్ని బట్టీ వేసుకుంటూన్న మందులని బట్టీ కూడా మారుతూ ఉంటుంది కొందరికి వైద్యుడి పరికరాలు చూడగానే గుండె దబదబ కొట్టుకుని ఈ పోటు పెరుగుతుంది ఇవన్నీ లెక్కలోకి తీసుకుని ఆరోగ్యంగా ఉన్న వ్యక్తుల రక్తపు పోటు 120/80 ఉంటుంది ఈ విలువలు 135/85 దాటితే ఆ వ్యక్తి అధిక రక్తపు పోటుతో బాధ పడుతూన్నట్లు అర్థం సాధారణంగా ఈ కొలతలు రెండు మూడు సార్లు తీసి సంఖ్యలు ఎక్కువగా ఉంటేనే రక్తపు పోటు ఎక్కువ ఉందని నిర్ణయిస్తారు.రక్త పోటు కొలవటానికి రెండు సంఖ్యలు వాడతారు ఈ రెండింటిలో మొదటి సంఖ్య (ఎగువ ఉన్న సంఖ్య) సిస్టాలిక్‌పోటు రెండవ సంఖ్య (దిగువ ఉన్న సంఖ్య) డయస్టాలిక్‌పోటు గుండె ముకుళించుకున్నప్పుడు రక్తం ఒక్క ఉదుటున ముందుకి వస్తుంది అప్పుడు ఈ పోటు ఎక్కువగా ఉంటుంది అది సిస్టాలిక్‌పోటు గుండె వికసించుకున్నప్పుడు ప్రవాహం అంతిమ దశలో ఉంటుంది అప్పుడు ఈ పోటు తక్కువగా ఉంటుంది అది డయాస్టాలిక్‌పోటుపూర్వపు రోజుల్లో ఉష్ణోగ్రతనీ రక్తపు పోటుని పాదరస స్తంభం పొడుగుని బట్టి కొలిచేవారు ఈ రోజుల్లో పాదరస స్తంభం వాడకుండానే కొలవగలుగుతున్నారు ప్రపంచవ్యాప్తంగా అకాల మరణాలకి అధిక రక్తపోటు ప్రధాన కారణం అధిక రక్తపోటును "నిశ్శబ్ద కిల్లర్" అని పిలుస్తారు స్పష్టమైన లక్షణాలు లేవు అనారోగ్యకరమైన జీవనశైలి అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది ఎక్కువ ఉప్పు (సోడియం) తినడం అధిక బరువు ఉండటం మరియు తగినంత వ్యాయామం చేయకపోవడం అలాగే పొగాకు వాడటం వంటి వాటి వల్ల రక్తపోటు వచ్చే అవకాశాలు ఎక్కువ(లక్ష్యాలు)రక్తపోటు లక్షణాల గురించి అవగాహన పెంచడం ప్రజలందరూ రక్తపోటును ఎప్పటికప్పుడు వైద్యుడు వద్ద చెకప్ చేయించుకోవడం అధిక రక్తపోటుకి సంబంధించిన ముందస్తు నివారణ పద్ధతులను తెలుసుకోవడం ఉత్తమమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ నాగమణి ఫాతిమా సిబ్బంది పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 18, మే 2021


## క్షీణిస్తున్నట్టేనా...!

గత నెల 5వ తేదీ మొదలుకొని రోజూ సగటున లక్షకుపైగా కేసులు నమోదవడంతో మొదలై గత పది రోజుల్లో దాదాపు 40 లక్షల కొత్త కేసులు(రోజుకు సగటున నాలుగు లక్షలు) వెల్లడైన నేపథ్యంలో కరోనా వైరస్ మహమ్మారి మన దేశంలో రెండున్నర కోట్ల కేసులకు దగ్గరవుతోంది. గత గురువారం ఒకేరోజు 4.14 లక్షల కేసులు నమోదై రికార్డు సృష్టించగా ఆ తర్వాత ఆ సంఖ్య క్రమేపీ తగ్గుముఖం పట్టడం మొదలైంది. ముఖ్యంగా కొత్తగా నమోదయ్యే కేసుల్లో 60 శాతం వాటాతో దేశాన్ని మొత్తం హడలెత్తించిన మహారాష్ట్ర మూడున్నర వారాలుగా శాంతిస్తోంది. ఢిల్లీ సైతం ఆ బాటలోనే వుంది. అయితే అదే సమయంలో కర్ణాటక, కేరళల్లో కేసుల సంఖ్య పెరిగాయి. అదృష్టవశాత్తూ ఆ రెండు రాష్ట్రాల్లో అనుకున్నంత ఉగ్రరూపం దాల్చలేదు. ఉత్తరప్రదేశ్ పరిస్థితి కూడా అంతే. అయితే నిరుడు ముసిరిన కరోనా సంగతలావుంచి, ఈసారి తిరిగి అది తలెత్తినప్పటినుంచీ ప్రభుత్వాలు ఏమేరకు స్పందించగలుగుతున్నాయని గమనిస్తే నిరాశే మిగులుతుంది. ఇంకా చాలాచోట్ల ఆక్సిజన్ కొరత రోగులను పీడిస్తూనే వుంది. వెంటిలేటర్ల సదుపాయం సాధారణ పౌరులకు అంత సులభంగా లభించడం లేదు. ఆసుపత్రుల్లో చాలినంతమంది సిబ్బంది వుండటం లేదు. ఉన్న సిబ్బందే తీవ్రంగా శ్రమించవలసి వస్తోంది. ఇప్పుడు వెల్లడవుతున్న జాతీయ గణాంకాలు ఏమేరకు వాస్తవ పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయన్న సందేహాలు నిపుణుల్ని సైతం వేధిస్తున్నాయి. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు ఇప్పటికీ అంతంతమాత్రమే. నిరుడు తప్పో ఒప్పో కేవలం కొన్ని గంటల వ్యవధి మాత్రమే ఇచ్చి దేశమంతా లాక్‌డౌన్ విధించారు. ఎవరినీ ఎక్కడికీ కదలనీయబోమంటూ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇలాగే వుంటే ఆకలితో దిక్కులేని చావు చస్తామన్న భయాందోళనలు ఏర్పడి, జనం నడకదారిన స్వస్థలాలకు వెళ్లాలని నిర్ణయించుకునేసరికి పది పదిహేను రోజులు పట్టింది. తగిన ప్రణాళికలు రూపొందించుకోవడానికి, వాటి అమలుకు అవసరమైనవన్నీ తరలించడానికి చురుగ్గా కదిలే ప్రభుత్వాలకు ఆ వ్యవధి చాలు. కానీ లాక్‌డౌన్ పేరిట ఎవరూ ఇల్లు కదలకుండా కాపలా కాయడం తప్ప చేయాల్సింది మరేం లేదన్న అభిప్రాయంతో చాలా ప్రభుత్వాలు వుండిపోయాయి. ఆ తర్వాతైనా తీసుకున్న చర్యలు పెద్దగా ఏమీ లేవు. మొదటి దశలో కరోనా చాలామంది నిపుణులు ఊహించినంత తీవ్రంగా లేనందుకు కేంద్రం దాన్ని స్వీయ ఘనతగా భావించుకుంది. ఆ పని చేస్తే చేశారు... కనీసం దానికి సమాంతరంగా ప్రజారోగ్యరంగ ప్రక్షాళనకు ఏం చేయాలన్నదానిపై దృష్టి పెట్టాల్సింది. ఒక పెద్ద విపత్తు విరుచుకుపడినప్పుడు మన దగ్గరున్న ఆరోగ్య వ్యవస్థ ఎందుకూ పనికిరాదన్న నిజాన్ని సకాలంలో గ్రహించగలిగితే దేశానికెంతో మేలు జరిగేది. గోవా ఉదంతం మన దుస్థితిని కళ్లకు కట్టింది. అక్కడ గత వారం కేవలం మూడు రోజుల వ్యవధిలో ఆక్సిజన్ కొరత కారణంగా 75మంది రోగులు మరణించారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందులో అన్నీ ఆక్సిజన్ కొరతతో ముడిపడివున్నవి కాదని ప్రభుత్వం అంటున్నది. నిజానికి మన దేశం మాత్రమే కాదు...అగ్రరాజ్యాలనుకున్న దేశాలు సైతం కరోనా మహమ్మారి తీవ్రతకు కళవళపడ్డాయి. ఎందుకంటే ఏ దేశంలోని వైద్య సిబ్బందికైనా ఈ పరిస్థితి పూర్తిగా భిన్నమైనది. ఎన్నడో వందేళ్లక్రితం వచ్చిన మహమ్మారులు సృష్టించిన విలయం తాలూకు జ్ఞాపకాలు మానవాళి మస్తిష్కం నుంచి చెదరడం మొదలైంది. మధ్యలో అడపా దడపా వచ్చినవి ప్రపంచంలో కొన్ని ప్రాంతాలకు పరిమితమయ్యాయి తప్ప మహమ్మారుల రూపం తీసుకోలేదు. ఈ క్షణానికి సజావుగా ఊపిరి తీసుకుంటున్నట్టే కనబడిన రోగి, ఆ మరుక్షణంలోనే ఆక్సిజన్ కోసం తలకిందువలవడం వైద్య సిబ్బంది ఊహించని ఉత్పాతం. తెల్లకోట్లతో, ప్రశాంత చిత్తంతో కనబడే వైద్య సిబ్బంది పీపీఈ కిట్లలో వుండటం...వార్డులో ఏదో ఒక మూల రొప్పుతూ రోగులు కనబడటం, ఇంతలోనే ఆప్తుల్ని పోగొట్టుకున్నవారు అక్కడ చేసే రోదనలు ఇతర రోగుల్లో భయాందోళనలు కలిగిస్తూ వారిని సైతం ప్రమాదంలో పడేయటం నిత్యకృత్యమైంది. ఎంతో పకడ్బందీ ఆరోగ్య వ్యవస్థ వున్నదనుకునే అమెరికా సైతం అనేక నెలలపాటు దిక్కుతోచని స్థితిలో పడింది. ఇతర దేశాల మాటెలావున్నా నిరుటితో పోలిస్తే ఇప్పుడు మనం ఎంతో మెరుగ్గా వుండాలి. సమస్య తలెత్తిన వెంటనే ఏం చేయొచ్చు...ఏం చేయకూడదన్న అంశాల్లో అప్పటికన్నా మన అవగాహన పెరిగింది. రోగి పరిస్థితి ఎప్పుడెలా మారొచ్చునన్న విషయంలోనూ వైద్య సిబ్బంది తగిన అంచనాలతో వున్నారు. కానీ లేనిదల్లా పాలకులకే. గతంతో పోలిస్తే కరోనా పరీక్షల సంఖ్య రెట్టింపుకన్నా ఎక్కువైన మాట వాస్తవమే. ఇప్పుడు వ్యాక్సిన్‌లు కూడా అందుబాటులోకొచ్చాయి. అయినా ఈ వేగం చాలదు. కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిన జాడలు కనిపిస్తున్నా, అవి మళ్లీ పైపైకి పోవన్న గ్యారెంటీ ఏమీ లేదు. గ్రామీణ ప్రాంతాల పరిస్థితేమిటన్న విషయంలో ప్రభుత్వాలు మరింత కూలంకషంగా శోధించాల్సిన అవసరం వుంది. కరోనా మహమ్మారి గురించి సకాలంలో హెచ్చరించటంలో విఫలమై అది ఉగ్రరూపం దాల్చడానికి దోహదపడిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంకా గుణపాఠాలు నేర్చిన దాఖలా లేదు. కరోనా తలెత్తి ఏడాదిన్నర దాటుతున్న ఈ తరుణంలో దీన్నుంచి సాధ్యమైనంత త్వరగా, కనిష్ట నష్టంతో బయటపడటానికి ఇంకేం చేయవచ్చునన్న విషయంపై కేంద్రం దృష్టి కేంద్రీకరించాలి.

# క్షతగాత్రి పాలస్తీనా..! నేపాల్ విషాదం..!



ఒక సంక్లిష్ట సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడం వెనకుండే ప్రధాన లక్ష్యం పరస్పరం తలపడే వైరి వర్గాల మధ్య సామరస్యాన్ని కుదర్చడం, శాంతి స్థాపన జరిగేలా చూడటం. కానీ ఆ పరిష్కారాన్ని వైరి వర్గాలు ఒక ఎత్తుగడగా మాత్రమే భావిస్తే, భవిష్యత్తులో బలాబలాల సమీకరణకు చిక్కిన వ్యవధిగా విశ్వసిస్తే... కనుగొన్న పరిష్కారం కాస్తా సమస్యను మించి జటిలంగా మారుతుంది. ఇప్పుడు ఇజ్రాయెల్ దళాలు నిరంతరాయంగా కురిపిస్తున్న నిప్పుల జడిలో ధ్వంసమవుతున్న పాలస్తీనాలో జరిగింది అదే. ఈ ఘటనల నేపథ్యాన్ని ఒకసారి చూడాలి. ఇజ్రాయెల్‌లో గత రెండేళ్లుగా నాలుగుసార్లు ఎన్నికలు నిర్వహించినా ఏ పార్టీకీ మెజారిటీ రాలేదు. పాలస్తీనాలో 2006 నుంచి పెండింగ్‌లో వున్న పార్లమెంటు ఎన్నికలు ఘర్షణలు మొదలైన వెంటనే వాయిదా పడ్డాయి. ఇప్పుడు వర్తమాన ఘర్షణల వెనకున్నదెవరో, ఏ ప్రయోజనం ఆశించి వీటిని సాగిస్తున్నారో సులభంగానే అంచనా వేయొచ్చు.మొత్తానికి ఇటు గాజా స్ట్రిప్ ను పర్యవేక్షిస్తున్న హమాస్‌కూ, అటు ఇజ్రాయెల్ దళాలకూ మధ్య సాగుతున్న సంకుల సమరంలో ఇంతవరకూ 83 మంది పాలస్తీనా పౌరులు కన్నుమూశారు. ఇందులో 17 మంది పిల్లలు, మరో ఏడుగురు మహిళలు. 480 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌వైపు ఒక సైనికుడు, ఆరుగురు పౌరులు మరణించగా అందులో కేరళకు చెందిన ఒక నర్సు కూడా వున్నారు. ఆకాశాన్నంటే భవంతులు కుప్పకూలాయి. మీడియా సంస్థ లున్న భవనం సైతం ఇజ్రాయెల్ దాడిలో నాశనమైంది. హింస నివారించి, అన్ని పక్షాలూ శాంతి స్థాపనకు ప్రయత్నించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పిలుపునిచ్చారు. కానీ ఎప్పటిలాగే ఆయన ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారు. ఆత్మరక్షణ చేసుకునే హక్కు ఆ దేశానికున్నదంటూ సమర్థించారు. అరబ్ఇజ్రాయెల్ ఘర్షణల్లో ఇది రివాజే. ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నట్టు హమాస్ మిలిటెంట్లు తొలి దాడికి దిగివుండొచ్చుగానీ... కానీ దానికి దారి తీసిన పరిణామాలేమిటి? ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో చరిత్రాత్మకమైన అల్ అక్సా మసీదులో ఎప్పటిలాగే ప్రార్థన లకు ఉపక్రమించిన వేలాదిమందిపై ఇజ్రాయెల్ పోలీసులు ఎందుకు దాడి చేశారు? ఇజ్రాయెల్‌కు ఆత్మ రక్షణ హక్కు వున్నట్టే పాలస్తీనా పౌరులకూ వుండాలి కదా! తటస్థంగా వుండదల్చుకుంటే వేరు. కానీ ఆ ముసుగులో ఒక పక్షానికే కొమ్ము కాయడం, దాని తీరు సరైందన్న అభిప్రాయం కలిగించే ప్రయత్నం చేయడం వంచన తప్ప మరేం కాదు. యాభై అయిదేళ్లక్రితం...అంటే 1967లో ఆరు రోజులపాటు జరిగిన అరబ్%-- %ఇజ్రాయెల్ యుద్ధంలో వర్తమాన విషాదానికి బీజాలున్నాయి. ఆ యుద్ధంలో తూర్పు జెరూసలేం ప్రాంతాన్ని జోర్డాన్ నుంచి ఇజ్రాయెల్ దళాలు కైవసం చేసుకున్నాయి. జెరూసలేం తమ రాజధాని అంటూ ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రకటించినా అంతర్జాతీయంగా దాన్నెవరూ గుర్తించలేదు. శాంతి ఒప్పందంలో భాగంగా తూర్పు జెరూసలేంలోని అల్%--%అక్సా మసీదు నిర్వహణ బాధ్యత జోర్డాన్ ఆధ్వర్యంలోని ఇస్లామిక్ ట్రస్టు అధీనంలో వుంది. కానీ ఆ కట్టడం వున్న 35 ఎకరాల ప్రాంతం ముస్లింలతోపాటు క్రైస్తవులకూ, యూదులకూ కూడా పవిత్రమైన ఆవరణ. యథాపూర్వ స్థితి ఏర్పడేలా చూసినప్పుడే ఏ శాంతి ఒప్పందమైనా నాలుగు కాలాలపాటు మనుగడ సాగిస్తుంది.కానీ జరిగింది అది కాదు. తూర్పు జెరూసలేంనుంచి ఇజ్రాయెల్‌ను పొమ్మనకుండా, అల్%--%అక్సా ఆవరణను మూడు మతాల వారూ సందర్శించడానికి వీలుకల్పిస్తూ రాజీ కుదిర్చారు. ఇదే సమస్యను మరింత జటిలం చేసింది. అక్కడ భిన్న మతాల తీవ్రవాద బృందాలమధ్య ఘర్షణలు జరగడం... వాటిని ఎప్పటికప్పుడు ఏదో రకంగా చల్లార్చడం రివాజైంది. అల్%--%అక్సా ప్రాంతంలో యూదు తీవ్రవాద బృందాల కదలికలు ఎక్కువయ్యాయని గత నెలలో జోర్డాన్ విదేశాంగమంత్రి ఫిర్యాదు చేశారు. ఇది రంజాన్ మాసమై నందువల్ల ఏ చిన్న ఘర్షణైనా పెనుముప్పుగా పరిణమించొచ్చని హెచ్చరించారుఈలోగా తమకూ ప్రార్థించే హక్కుందంటూ యూదు తీవ్రవాద బృందాలు పేచీ మొదలెట్టాయి. అంతక్రితమే పాత నగరంలో యూదు ఛాందస బృందాలకూ, పాలస్తీనా పౌరులకూ ఘర్షణలు రాజుకున్నాయి. ఆ సాకుతో ముస్లింలు అటు రావడానికి వీల్లేదంటూ ఇజ్రాయెల్ పోలీసులు ఆంక్షలు విధించారు. అలాగే ఇజ్రాయెల్ పౌరుల కోసం ఆవాసాల నిర్మాణం మొదలైంది. ఇవన్నీ ఎందుకు చోటుచేసుకున్నాయెూ సులభంగానే అంచనా వేయొచ్చు. అధికారాన్ని అంటిపెట్టుకుని వుండాలన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆశలపై గత రెండేళ్లలో ఒకసారి కాదు... నాలుగుసార్లు ఆ దేశ ప్రజలు నీళ్లు చల్లారు. మళ్లీ పాలస్తీనా పోరు రాజేసి గట్టెక్కాలని ఆయన ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. తాజాగా ఇజ్రాయెల్ విపక్షాలన్నీ నెతన్యాహూ లేకుండా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాయి. వర్తమాన ఘర్షణ నెతన్యాహూ కోరుకుంటున్నట్టు ఆయన స్థితిని మెరుగుపరుస్తుందో లేదో చూడాలి. అయితే ఈ దారుణ మారణ హోమంలో పాలస్తీనా పౌరులు సమిధలవుతున్నారు. దీన్నంతటినీ నిర్వికారంగా చూస్తూ వుండిపోవడం మానవీయతకే అపచారమని ప్రపంచ పౌరులు గుర్తిస్తే తప్ప ఇందుకు శాశ్వత పరిష్కారం దొరకదు. దురాక్రమణ దారుగా, మారణహోమ సృష్టికర్తగా, అకారణ పేచీలతో నిత్యం పాలస్తీనా పౌరులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న ఇజ్రాయెల్ 1967కు ముందునాటి భూభాగానికి ఉపసంహరించుకోవడం ఒక్కటే వారి శాశ్వత భద్రతకు గ్యారంటీ ఇవ్వగలదు.



ఒకపక్క రాజకీయ అస్థిరతలో, మరోపక్క రోజురోజుకూ పెరుగుతున్న కరోనా మహమ్మారి కేసు లతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపాల్ ఇప్పట్లో కుదుటపడే జాడలు కనబడటం లేదు. నాలుగు రోజులక్రితం పార్లమెంటులో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంలో ఓటమి పాలై ప్రధాని పదవికి రాజీనామా చేసిన కేపీ శర్మ ఓలి శుక్రవారం మళ్లీ ఆ పదవిని అధిష్టించటం అక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. నిరుడు డిసెంబర్‌లో పార్లమెంటు దిగువసభను రద్దు చేస్తూ శర్మ నిర్ణయం తీసుకున్ననాటి నుంచి నేపాల్ ఇబ్బందుల్లో పడింది. వాస్తవానికి అప్పటికి ప్రతినిధుల సభకు ఇంకా ఏడాది గడువుంది. 275 మంది సభ్యులుండే సభలో అధికార పక్షమైన నేపాల్ కమ్యూనిస్టు పార్టీ(సీపీఎన్)కి 174 మంది మద్దతుంది. అయితే పార్టీలో మరో బలమైన వర్గానికి నాయకుడిగా వున్న మాజీ ప్రధాని ప్రచండతో లోగడ కుదిరిన అవగాహనకు భిన్నంగా శర్మ సమస్త అధికారాలూ గుప్పిట బంధించటంతో ఇద్దరికీ చెడింది. తనను పదవినుంచి దించేందుకు ప్రచండ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడానికి ప్రతినిధుల సభను శర్మ ఓలి హఠాత్తుగా రద్దు చేశారు. నేపాల్‌లో కరోనా వైరస్ చాలా తీవ్రంగా వుంది. అన్ని జిల్లాల్లో గత రెండు వారాలుగా కఠిన నిబంధనలు అమలవుతున్నాయి. కరోనా ఉధృతితో మన దేశంలో మళ్లీ ఆంక్షలు విధించడంతో జడిసిన నేపాల్ వలసకూలీలు స్వదేశానికి వెళ్లారు. ఆ తర్వాతే కరోనా మరింత ఉగ్రరూపం దాల్చింది. ఏప్రిల్ నెలంతా ఆ దేశంలో వంద కేసులుండగా, ప్రస్తుతం రోజుకు 9,000 కొత్త కేసులు బయటపడుతున్నాయి. వైద్య సదుపాయాలు లేవంటూ రోగులను ఆసుపత్రులు వెనక్కిపంపడం రివాజుగా మారింది. సాధారణ ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు మొదలుకొని ఆక్సిజన్, వెంటిలేటర్ వరకూ అన్నిటికీ కొరత వున్నదని వైద్య రంగ నిపుణులు చెబుతున్నారు. పర్యవసానంగా ప్రాణాలు కోల్పోతున్న రోగుల సంఖ్య కూడా పెరుగుతున్నది. అసలు నేపాల్‌లో కరోనా పరీక్షలుగానీ, క్వారంటైన్ కేంద్రాల నిర్వహణ గానీ లేదు. నిరుడు కరోనా విజృంభించినప్పుడు సైన్యం సాయం తీసుకున్న ప్రభుత్వం ఈసారి నిమ్మకు నీరెత్తినట్టు వుండిపోయింది. ప్రభుత్వం తన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వైద్య రంగంపై కేంద్రీకరించాల్సిన ఈ తరుణంలో నేపాల్ రాజకీయ నాయకులు అధికార క్రీడ ప్రారంభించారు. నిరుడు డిసెంబర్‌లో పార్లమెంటు రద్దు చేసినప్పుడే శర్మ ఓలిని అందరూ తప్పుబట్టారు. అప్పటికి కరోనా తీవ్రత తగ్గి కాస్త కుదుటపడుతున్నట్టు కనబడినా, నిర్లిప్తత పనికిరాదని హెచ్చరించారు. పాశ్చాత్య దేశాల్లో ఆ మహమ్మారి విజృంభిస్తున్న తీరును ఎత్తిచూపారు. అయినా అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం పెడచెవిన పెట్టాయి. శర్మ ఓలిని తప్పిస్తే అన్నీ సర్దుకుంటాయని విపక్షాలూ... వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారం దక్కనివ్వరాదని ఆయన పట్టుదల ప్రదర్శించారు. ఈలోగా పార్లమెంటు రద్దు నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా వున్నదని మొన్న ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ప్రతినిధుల సభను పునరుద్ధరించింది. మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించి, ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించవచ్చుని కలలుగన్న శర్మ ఓలి దీంతో కంగుతిన్నారు. పైగా అసలు సీపీఎన్ (యూఎంఎల్), సీపీఎన్(మావోయిస్టు సెంటర్)లు విలీనమై ఆవిర్భవించిన సీపీఎన్ కూడా చెల్లుబాటు కాదని మరో తీర్పులో సుప్రీంకోర్టు తెలిపింది. ఉమ్మడిగా వున్నప్పుడే అంతర్గత కలహాలతో సతమతమైన పార్టీ రెండుగా విడిపోయాక మాత్రం సమష్టిగా ఏం పనిచేస్తుంది? పర్యవసానంగా శర్మ ఓలి సర్కారు ఓడిపోయింది. మూడు రోజుల్లో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ దేశ అధ్యక్షురాలు విద్యాదేవి భండారీ విపక్షాలను కోరినా ఆ అవకాశాన్ని అవి అందిపుచ్చుకోలేకపోయాయి. పర్యవసానంగానే మళ్లీ శర్మ ఓలియే ప్రధాని పదవి అధిష్టించారు. కానీ నెలరోజుల్లో ఆయన తన బలనిరూపణ చేసుకోవాలన్న షరతు వుండనే వుంది. అది ఎటూ సాధ్యం కాదు గనుక నేపాల్‌లో ఎన్నికలు తప్పకపోవచ్చు. మన దేశం ఇంతవరకూ ఇచ్చిన 20 లక్షల వ్యాక్సిన్లు మినహా ఇతరత్రా టీకాల లభ్యత లేకపోవడం, స్థానికంగా వుండే ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చడానికి కావాలనే ప్రభుత్వం టీకాల కొరత సృష్టించిందని విమర్శలు రావడం నేపాల్‌లో నెలకొన్న అమానవీయ స్థితికి అద్దంపడుతుంది. దక్షిణాసియాలో వేరే దేశాలతో పోలిస్తే దారుణమైన పేదరికంలో మగ్గుతున్న నేపాల్ ఇంతటి మహావిపత్తులో చిక్కుకోగా ఒక్కటంటే ఒక్క పార్టీ కూడా అందుకు తగినట్టు స్పందించాలన్న ఇంగిత జ్ఞానాన్ని ప్రదర్శించలేకపోయాయి. ప్రజల ప్రాణాలను కాపాడటానికి ఎలాంటి చర్యలు అవసరమన్న అంశాన్ని గాలికొదిలి రాజకీయ ఎత్తుగడల్లోనే అవి పొద్దుపుచ్చాయి. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన శర్మ ఓలి ఏదో ఒరగబెడతారన్న భ్రమలు ఎవరికీ లేవు. కరోనా రానీయకుండా కట్టడి చేయడానికి ప్రతి ఇంటి గుమ్మానికి జామ ఆకులు కట్టమని రెండు నెలల క్రితం పిలుపు నిచ్చి ఆయన నవ్వులపాలయ్యాడు. కాస్త హెచ్చుతగ్గులుండొచ్చుగానీ... వర్ధమాన దేశాల్లో చాలా చోట్ల నేపాల్ మాదిరే ప్రజాస్వామ్య వ్యవస్థలు నిరర్థక వేదికలుగా మారాయి. జవాబుదారీతనానికి తిలోదకాలిస్తున్నాయి. అంతా సజావుగా సాగినప్పుడు తమ ఘనతేనని చెప్పుకునే అధినేతలు, సంక్షోభం చుట్టుముట్టాక ప్రజలపైనో, ప్రకృతిపైనో నెపం వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీన్నుంచి సాధ్యమైనంత త్వరగా నేపాల్ ప్రజలు బయటపడాలని ఆకాంక్షించడం మినహా ఎవరూ చేయగలిగింది లేదు.

# మహా కవి, రచయిత, అనువాదకులు, వక్త, ఉద్యమ కారులు 'కలేకూరి ప్రసాద్' 8వ వర్ధంతి

కలేకూరి ప్రసాద్ 1964 అక్టోబర్ 25 సరోజిని , శ్రీనివాస్ రావు దంపతులకు రెండవ సంతనంగాజన్మించారు. 1968 కంచికచర్ల కోటేశు ఘటన జరిగనప్పుడు నాలుగు సంవత్సరాలు ఆ ఘటన అలజడి లో నుంచే కలేకూరి ప్రసాద్ ఒక పేను ఉప్పెనలా మారాడు అంటారు స్థానికులు.నిత్యం రగిలే మంట కలేకూరి ప్రసాద్.కారంచేడు , చుండూరు ,పదిరికుప్పం , నీరుకోండ,గోకరాజు పల్లి ,బత్తినపాడు ,లక్ష్మింపేట ఘటనకు స్పందిచి అనేక పాటలు , కవితలు రూపొందించి , స్వయంగా ఉ ద్యమంలో మమేకమైవాడు. కారంచేడు ఒగ్గు కథ కలేకూరి నుంచి జాలువారినదే. 1985 లో ప్రకాశం జిల్లా 'టంగుటూరు'లో ఇందిర హత్యనుంచి వచ్చిన పాట ' కర్మభూమిలో పూసిన ఓ పువ్వా విరిసి విరియని ఓ చిరునవ్వా ' పాట అప్పుడు రాసిందే . దానిని తర్వాత శ్రీరాములయ్య సినిమాలో ఉపయోగించుకున్నారు. అదే సినిమాలో ' భూమికి పచ్చాని రంగేసినట్టో అమ్మలాలో ' పాట కూడా. జయం మనదేరా లో చిన్నిచిన్ని ఆశలన్నీ పాట , బహుజన ఉద్యమాలకు అనేక పాటలు రాసి ఉద్యమాలను ఉ ధృతంచేసారు.'కుమిలిపోయిన నలిగిపోయిన చుండూరు గుండెల గాయం 'పాట చుండూరు ఉ ద్యమానికి వెన్ను ధనై నిలిచింది.
దళిత మ్యానిఫెస్టో లాంటి కవిత . 'పిడికెడు ఆత్మగౌరవం 'కోసం రాసాడు.
దళిత సాహిత్యం , దళిత కిరణాలు, దళిత ఉద్యమం – దళిత సాహిత్యోద్యమం ,
ఆంధ్రప్రదేశ్ దళితులు లాంటి పుస్తకాలు కలేకూరి ప్రసాద్ రాసారు. అనేక అనువాదాలు చేసారు
మహాశ్వేతాదేవి ' రుదాలి' , ఛోళీకే పీచే,'పాలతల్లి.
అరుంధతీ రాయ్ ' ఊహలు సైతం అంతమయ్యే వేళ',
స్వామిధర్మతీర్థ ' హిందూ సామ్రాజ్య వాద చరిత్ర'.
ప్రిము లెవి ' ఖైదీ నెం 174517', బషీర్ కథలు ,కిశోరు శాంతబాయి కాళే ఆత్మకథ 'ఎదురిత'చేగువేరా రచన ,
ఏ.జి.నూరాని ' ఇస్లాం – జిహాద్'.
బోపాల్ డాక్యుమెంట్ ,గెయిల్ అంవతే ' మహాత్మా జ్యోతిరావు ఫూలే'లాంటి అనేక పుస్తకాలు అనువాదం చేసారు. పాబ్లో నెరుడా , నామ్ దేవో ధసాల్, డేవిడ్ దియెావ్, శరణ్ కుమార్ లింబాలే, దయాపవర్ ,ఎల్.ఎస్.రోకాడే,ఖలీల్ జిబ్రాన్ , గూగివా థియాంగో
జాతీయ ,అంతర్జాతీయ కవులు దాక అందరిని తెలుగు సాహిత్య లోకానికి కవిత్వం ద్వారా పరిచయం చేసారు . అసలు కన్నా అనువాద మే బాగుంది అనేవారు ఉన్నారు.
అనేక అంతర్జాతీయ అంశాలపై వివిధ పత్రికలలో వ్యాసాలు , రాసారు.
ఉద్యమం సంబంధించిన దాదాపు నాలుగు వందల పాటలు రాసాడు అంటారు మిత్రులు.
కలేకూరి ప్రసాద్ సాహిత్యం కోసం తన పేర్లుశబరి , సంఘమిత్ర , యువక , కోటేశు ,కవన పేర్లతో రాసాడు.కవిత్వం , అనువాదం , పాటలు , గొప్ప వక్త , ఉద్యమాన్ని స్వయంగా నిర్మించడం కలేకూరి ప్రసాద్ లో అనేక కోణాలు ఉ న్నాయి. 1994 లో బహుజన సమాజ్ పార్టీ నుంచి నందిగామ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసారు.
ఆంధ్రభూమి లో సబ్ ఎడిటర్ గా కొంత కాలం చేసారు. కంచికచర్ల ప్రాంతంలో అనేక ఉద్యమంలో క్రియశీలక పాత్ర వహించాడు. ఏదైనా కలేకూరి ప్రసాద్ జీవితం మొత్తం ఉద్యమం – సాహిత్యం కొరకే జీవించాడు. తెలుగు రాష్ట్రం మొత్తం కలేకూరి అభిమానులు ఉ న్నారు.
ఎవరిని తక్కువగా చులకనగా చూడకపోవడం కలేకూరి ప్రసాద్ వ్యక్తిత్వం . డబ్బులపై మోజు లేనోడు, పూరిగుడిశో , మిద్దెల్లో ఒకేలా బతికాడు.
ఎప్పుడూ జనంలోనే బతికాడు.జనంకోసమే బతికాడు నిరంతరం దళిత సమాజం మార్పుకోసం , రాజ్యాధికారం కోసమే రచనలు చేసాడు.
ఉవ్వెత్తున ఎగిసిపడే అలల



కెరటంలాగా తన మాట దారాళంగా ఉంటుంది.
అతను మాట్లాడుతుంటే సభలో అలజడులు పుట్టాల్సిందే.కలేకూరి ప్రసాద్ 50 వ పుట్టినరోజు ఒంగోలు లో ఘనంగా జరిగింది. అప్పటికే కలేకూరి ప్రసాద్ ఆరోగ్యం సరిగ్గా లేదు. జీవితం లో ఎభై సంవత్సరాల బతుకులో దాదాపుగా 35 సంవత్సరాలు ఉ ద్యమం కోసమే పనిచేసాడు.
అనేక అవమానాలు , అనేక అటుపోట్లు , ఎదుర్కొని దళిత ఉ ద్యమం కోసం నిరంతరం పెనుగు లాట లాడిన ఊపిరి 2013 మే 17 న ఆగిపోయింది.



## పేకాట స్థావరాలపై దాడి నలుగురి అరెస్ట్

రేపల్లె, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని 28 వ వార్డు లో పేకాట ఆడుతున్న స్థావరాలపై పట్టణ ఎస్సైలు చాణిక్య ఫిరోజ్ తమ సిబ్బందితో పేకాట స్థావరాలపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 13580 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు. ఈ మేరకు వారి పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సైలు తెలిపారు. ఎవరైనా జూదం, పేకాట, కోడి పందాలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సైలు హెచ్చరించారు. ఇదేవిధంగా పట్టణంలోని 19 వార్డులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5080 రూపాయలు స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చాణక్య తెలిపారు.

## రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ



పెనుగంచిప్రోలు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు మండలంలోనికొల్లికూళ్ల గ్రామంలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకుజీలుగ విత్తనాలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిషోర్ కుమార్, పెనుగంచిప్రోలు మండల వ్యవసాయాధికారి లక్ష్మి రెడ్డి,సుబయిగూడెం సర్పంచ్ పాపినేని వెంకటేశ్వ రావు, ఆర్.బి.కె.పావని తదితరులు పాల్గొన్నారు.

## సిసిసి లో చికిత్స పొంది కోవిడ్ జయించిన వారికి ప్రోత్సాహకం

**కోవిడ్ పాజిటివ్ వారికి " రివార్డ్ .. ది ... రికవర్డ్ ... " సిసిసి లో చికిత్స పొంది కోవిడ్ జయించిన వారికి ప్రోత్సాహకం గూడవల్లిలో సోమవారం లక్కీడిప్ ద్వారా విజేతలను ఎంపిక చేశాం ... ఫోన్ లో విజేతలతో మాట్లాడి అభినందించిన కలెక్టరు మరింతమందికి స్పూర్తిగా నిలిచేలాగా మీయొక్క అనుభవాలను పంచుకోవాలి .. కలెక్టరు ఏ.యండి:ఇంతియాజ్**

విజయవాడ ,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ బారినపడిన వారికి కోవిడ్ కేర్ సెంటర్ ద్వారా వైద్యచికిత్సలు అందించి వారిలో మనో ధైర్యాన్ని నింపగలిగామని , ఎందరో కరోనాను జయించి ఇళ్లకు వెళ్లడం ఆనందకరం అని జిల్లా కలెక్టరు ఏ.యండి . ఇంతియాజ్ పేర్కొన్నారు . స్థానిక గూడవల్లిలోని కోవిడ్ కేర్ సెంటర్ ( సిసిసి ) ను సందర్శించి అక్కడ వైద్యచికిత్స పొందుతున్నవారితో మాట్లాడి అనంతరం తొలివారం విజేతల లక్కీడిప్ లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టరు ఇంతియాజ్ మాట్లాడుతూ కోవిడ్ కేర్ సెంటర్ లో డాక్టర్ల ప్రత్యక్ష పర్యవేక్షణతో పాటు పౌష్టికాహారాన్ని , మందుల ను ఉచితంగా అందిస్తున్నామన్నారు . కోవిడ్ పాజిటివ్ కలిగినవారు ఆసుపత్రుల్లోనే చేరి వైద్య సేవలు పొందాలని ఎదురుచూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు . కోవిడ్ పాజిటివ్ గలవారి ఆరోగ్యాన్ని పరిగణనలోనికి తీసుకుని డాక్టర్లు కోవిడ కేర్ సెంటర్లకు సిఫార్స్ చేస్తారన్నారు . హోమ్ ఐసోలేషన్ లో ఉండేందుకు అవకాశం లేనివారికి సిసిసి కేంద్రాల ద్వారా ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తున్నామన్నారు . ఈ కేంద్రాలలో ఉండి కోవిడ ను జయించి ఇంటికి వెళ్లినవారు ఇక్కడ అందుతున్న వైద్య సేవలను గురించి వివరించాలని కలెక్టరు తెలిపారు . కరోనాను జయించి ఇంటికి వెళ్లడం తమలో మనో ధైర్యాన్ని పెంచింది .. చికిత్స పొందుతున్న కోవిడ్ బాధి తులు .... గూడవల్లిలో చికిత్స పొందుతున్న కోవిడ్ బాధితులతో కలెక్టరు ఇంతియాజ్ ముఖాముఖి మాట్లాడారు . ఇక్కడ సౌకర్యాలు , వైద్య సేవలు , మందులు అందించడం , ఆహారం , పారిశు ధ్యం ఎలా ఉన్నాయని అడిగారు . దీనికి స్పందించిన అక్కడ చికిత్స పొందుతున్నవారు చప్పట్లతో కలెక్టరుకు అభినందనలు తెలియజేశారు . ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని , ఎంతోమంది మాతోటివారు కరోనాను జయించి ఇంటికి వెళ్లడం తమలో మనో ధైర్యాన్ని పెంచిందని తెలిపారు . గూడవల్లిలో లక్కీడిప్ నిర్వహించిన కలెక్టరు : జిల్లాలోని సిసిసి ద్వారా కోవిడ్ వైద్య సేవలు పొంది కోవిడ్ ను జయించి స్పూర్తిగా నిలిచిన వారికి ప్రోత్సాహకంగా " రివార్డ్ .. ది ... రికవర్డ్ ... క్రింద నగదు బహుమతులను అందిస్తున్నట్లు కలెక్టరు తెలిపారు . సోమవారం నుండి ఆదివారం వరకు 7 రోజులు ఆయా కేంద్రాలలో చికిత్స అనంత రం డిశ్చార్జి అయిన వారి పేర్ల తో చీటీలను వేసి లక్కీడిప్ తీయడం జరుగుతుందన్నారు . సిసిసి కేంద్రాల్లో వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది చేతులు మీదుగా లక్కీడిప్ తీస్తామన్నారు . గూడవల్లి సెంటర్ లో ఈవారం జిల్లాలో డిశ్చార్జి అయిన 92 మంది పేర్ల నుంచి ముగ్గురు విజేతలను



ఎంపిక చేశామన్నారు . ఇప్పటివరకూ జిల్లాలో సిసిసి ల ద్వారా 715 మంది వైద్య సేవలు పొందారన్నారు . గూడవల్లి కేంద్రంలో 563 మంది చేరగా వారిలో పురుషులు 374 , మహిళలు 162 మంది , బాలురు 8 మంది , బాలికలు 19 మంది ఉ న్నారన్నారు . ఇప్పటివరకూ చికిత్స పొందినవారిలో గూడవల్లి నుండి 445 మంది కోవిడ్ ను జయించారన్నారు . ఈవారం లక్కీడ్రాలో కె.సూర్యనారాయణ మొదటి బహుమతి రూ . 15 వేలు , ఏ . వెంకట నరసింహ రెండవ బహుమతి రూ . 10 వేలు , టి.సురేంద్ర మూడవ బహుమతి రూ . 5 వేలు గెలుపొందారని , ఈ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామన్నారు . ఈసందర్భంగా విజేతలతో ఫోన్ లో మాట్లాడిన కలెక్టరు వారికి అభినందనలు తెలుపుతూ కోవిడ్ కేర్ సెంటర్ లో చేరి కోవిడ్ ను జయించవచ్చన్న సందేశాన్ని ప్రజల్లోకి , మీ బంధువులకు , స్నేహితులకు , శ్రేయోభిలాషులకు తెలియజేసి భరోసాను కల్పించాలని కోరారు . ప్రతీవారం ఒక్కో కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా సిసిసి లో చేరి కోవిడ్ ను జయించిన వారి జాబితా నుంచి విజేతలను ప్రకటిస్తామని పిడి డిఆర్ డిఏ యం . శ్రీనివాసరావు తెలిపారు . జిల్లాలో గూడవల్లి , జెయన్ యు ఆర్ యం కాలనీ – విజయవాడ , లేడీ ఆం పెథిల్ కాలేజీ – మచిలీపట్నం , కోవిడ్ కేర్ సెంటర్ జగ్గయ్య పేట , నోబెల్ కాలేజీ మచిలీపట్నం , యల్ బి ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్ మైలవరం , డా . కె.ఆర్ . గౌతమ్ స్కూలు గుడివాడ లలో కోవిడ్ కేర్ సెంటర్లను నిర్వహిస్తున్నామన్నారు . మొత్తం 645 రూమ్ లతో 3,136 మందికి వసతి కల్పించడం జరుగుతోందన్నారు . ఈకార్యక్రమంలో సిసిసి జిల్లా నోడల్ అధికారి , పిడి డిఆర్ డి ఏ యం . శ్రీనివాసరావు , గూడవల్లి కేంద్రం నోడల్ ఆఫీసరు డిప్యూటీ కలెక్టరు సరళావతి , తహశీల్దారు , వైద్యులు , సహాయక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని మరోసారి చాటుకున్న వల్లభనేని



గన్నవరం,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.సెకండ్ వేవ్ కరోనా వైరస్ తీవ్రరూపం దాల్చి విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కరోనా వైరస్ బారినపడి హాస్పిటల్ చికిత్స పొందుతూ ఆక్సిజన్ కొరతతో మృతి చెందుతున్న ఘటనలు పునరావృతం కాకూడదని సంకల్పంతో ఎమ్మెల్యే వంశీ చిన్నఆవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ కోవిడ్ హాస్పిటల్ కు 20 ఆక్సిజన్ సిలిండర్లతో పాటు 50 ఆక్సిజన్ ఫ్లో మీటర్లు వితరణగా ఇచ్చారు.సోమవారం ఎమ్మెల్యే వంశీ కార్యాలయం సిబ్బంది,స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు హాస్పిటల్ యాజమాన్యానికి అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు తోట వెంకయ్య,అనగాని రవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకోసం ఎమ్మెల్యే వంశీ తీసుకున్న చొరవ ఆయన దాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఎదుటివారికి సాయం చేయడంలో తనకు తానే చాటి అని మరో మారు నిరూపించుకున్నారని తెలిపారు. ఇప్పటికే కొద్ది రోజుల క్రితం పిన్నమనేని హాస్పిటల్ కు 70 ఆక్సిజన్ సిలిండర్లు, ఆదివారం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్స్ 100 ఆక్సిజన్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందన్నారు.సెకండ్ వేవ్ కరోనా వ్యాపి చెందినప్పటి నుండి నియోజకవర్గ పరిధిలోని అధికారులను అప్రమత్తం చేసి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ,నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎవరైనా కోవిడ్ బారినపడి బాధపడుతున్న వారికి స్వయంగా అధికారులతోను,హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి అవసరమైన బెడ్లు అవసరమైన మందులు అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిసూ తగు జాగ్రత్రలు తీసుకోవాలని,అనుకోని పరిస్థితుల్లో కరోనా బారిన పడినా ఎవరు అధైర్య పడవద్దన్నారు.ఎవరికి ఎటువంటి వైద్య సాయం చేయాలన్నా చేయడానికి ఎమ్మెల్యే వంశీ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.హాస్పిటల్ ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ సెకండ్ వేవ్ కరోనా విజృంభించి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులకు ఆక్సిజన్ కూడా దొరకని పరిస్థితుల్లో ఎమ్మెల్యే వంశీ ఆక్సిజన్ సిలిండర్లు, ఫ్లో మీటర్లు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నఆవుటపల్లి,పెద్దఆవుటపల్లి సర్పంచులు గోగులమూడి విజయలక్ష్మి,బాణావతు తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఓలుపల్లి రంగా,మేచినేని బాబు,జడ్పీటీసీ అభ్యర్థి అన్నవరపు ఎలిజబెత్ రాణి, గోగులమూడి దుర్గారావు,గొంది పరంధామయ్య,మెండెం రాంబాబు, మోదుగమూడి వెంకటేశ్వరరావు, మూల్పూరు ప్రభుకాంత్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ చిట్యాల గ్రామంలో శానిటేషన్ పనులు

బెల్లంకొండ: (ప్రజా పాలన) స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నట్లు న్యూ చిట్యాల గ్రామ సర్పంచ్ బాణావత్ నరసింహ నాయక్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంకల్ప కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం విజయవంతం చేసేందుకు గ్రామంలో అందరి సహకారం అవసరం అన్నారు స్వచ్ఛ సంకల్పానికి కార్యాచరణ రూపొందించి జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరి శంకర్రావు నేతృత్వంలో అమలు చేస్తున్నామన్నారు ఉదయం 6 గంటల నుండి గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రతాప్ కుమార్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను పారిశు ధ్య కార్మికుల తో తొలగించి డ్రైనేజీలు శుభ్రపరచడం సున్నం బ్లీచింగ్ శానిటైజర్ వెదజల్లించడం జరుగుతుందన్నారు పంచాయితీ పైపులైను లీకేజీలు ఎక్కడైనా ఉంటే వాటిని మరమ్మతులు చేసి తాగు ఓవర్ హెడ్ ట్యాంక్ శుభ్రపరిచి నీటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి కుళాయిలు మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టడం విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ బలుపులు తనిఖీలు చేయించే గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు గ్రామ ఉపసర్పంచ్ ముర్రి



మేకల హుస్సేన్ మాట్లాడుతూ కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తో పాటు శానిటేషన్ ఉపయోగించాలని ప్రతి ఒక్కరు మాస్క్ తప్పనిసరిగా ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మొగలి రవీంద్ర షేక్ సైదా షేక్ సుభాని నున్సావత్ వెంకట్రావు నాయక్ భూక్య కామేశ్వరరావు నాయక్ పాశం రామకోటేశ్వరరావు ఉ ల్లిగడ్డల వీరయ్య ప్రసాద్ నాయక్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## కరోనా నియంత్రణపై పెనుగంచిప్రోలు లో ఉన్నత స్థాయి సమావేశం

జగయ్యపేటమే 17ప్రజాపాలన: పెనుగంచిప్రోలు గ్రా మమేజర్ పంచాయతీ సర్పంచ్ వేల్పులపద్మ కుమారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరి గింది.కరోనా ఉన్నత అధికారులతో సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోగ్రామంలో ఉ ద్ధతంగా వ్యాపిస్తున్న కరోనా వ్యాధిని నివారించేం దుకుతక్ష ణంతీసుకోవలసినచర్యలను. ఈసమావేశంలో తీవ్రం గా చర్చించారు.ప్రజలనుచైతన్యపరచడం, ఉదయం పద కొండున్నర గంటల తర్వాత ప్రజలను బయటికి రానివ్వకుండా చర్యలు తీసుకొనడం,పెను గంచిప్రోలు గ్రామంలో ప్రధాన రహదారులపై పోలీస్ పికెట్స్ ఏర్పా టు చేయడంవాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది.ఏఎన్ఎం లు. సోషల్ వర్కర్లు. తదితరులతో కలిసి ఈ కరోనా నియంత్రణ ను ప్రజలు పాటించే విధంగా గా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామమంతా మరొకసారి విస్తృతంగా ఐపో హైపో ఫ్లోరైడ్ ద్రావణం, బ్లీచింగ్, పి చికారీచే



యించాలని నిర్ణయించారు.ఇప్పటికే పంచాయతీ ప రిధిలో ప్రతి రోజు కరోనా వ్యాధి ప్రధాన ప్రాం తం లో హైపో ఫ్లోరైడ్ ద్రావణం బ్లీచింగ్ చెల్లించడం జరుగు తుందనితెలిపారు. గ్రామ ప్రజలభద్రత,ఆరోగ్యం, వారి ప్రాణాలనుకాపాడడం తమ కర్తవ్యమని అందరూ ని ర్ణయించారు. ఈ విషయంలో ప్రజలసహకారం తప్ప నిసరిఅనివారువిజ్ఞప్తిచేశారు.ప్రభుత్వ విప్ శాసనస భ్యులు సామినేని ఉదయభాను ఏర్పాటుచేసినవంద పడకల కరోనా చికిత్స కేంద్రాన్నిఉపయోగించు కోవా లనిప్రజలకు విజ్ఞప్తి చేశారు.అక్కడ మందులు ఆహా రం ఉచితంగా ఇస్తున్నారని అక్కడ అ చికిత్సతీసుకొా ని వ్యాధి నివారణకి. ప్రబలకుండా సహకరించాలని కరోనా వ్యాధిసోకిన వారిని సమావేశం కోరింది . ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ మాట్లాడు తు గ్రామంలోనిప్రజల రక్షణ కొరకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈసమావే శంలోపెనుగంచిప్రోలుమండల తహసిల్దార్ శ్రీమతి షా కీర మున్నీషా బేగంపెనుగంచిప్రోలు మండల అభివృ ద్ధి అధికారి శ్రీ బొల్లా రాజు పెనుగంచిప్రోలు మండలం వైద్యశాల డాక్టర్ అనిల్ కుమార్, పెనుగంచిప్రోలు పో లీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ గరికపాటిరా మకృష్ణ. ఈ వోపీఆర్డీ శ్రీమతి పద్మ,సచివాలయ కార్యదర్శులు శ్రీ యన్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ పై టాస్క్ ఫోర్స్, మినిట్స్ సమావేశం

**- కోవిడ్ -19 సోకిన వారిని కాపాడడంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండండి**

**- ఆక్సిజన్ కోసం నిధులు అందుబాటులో ఉండేలా చర్యలు**

**- కోవిడ్ కేంద్రంలో కొరత, అంతరాయం లేకుండా చూడండి**

**- వైద్య, విద్యుత్ అధికారులకు మంత్రి కొడాలి నాని ఆదేశం**

**- మంత్రి పేర్ని నానితో కలిసి టాస్క్ఫోర్స్, మినిట్స్ సమావేశం**



గుడివాడ, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ -19 సోకిన వారిని కాపాడడంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆదేశించారు. సోమవారం కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తో కలిసి కోవిడ్ పై టాస్క్ ఫోర్స్, మినిట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలోని కోవిడ్ కేంద్రానికి అవసరమైన ఆక్సిజన్ కొరత, అంతరాయం లేకుండా చూడాలని వైద్య, విద్యుత్ శాఖల అధికారులను ఆదేశించారు. ఆక్సిజన్ కొనుగోలు కోసం నిధులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని, అన్ని మార్గాల్లో ఆక్సిజన్ ను సమకూర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం గుడివాడ కోవిడ్ కేంద్రంలో 20 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నాయని, మరో 10 ఆక్సిజన్ బెడ్స్ తో పాటు ఇంకో 20 నాన్ ఆక్సిజన్ బెడ్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కోవిడ్ కేంద్రంలోని ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కోవిడ్ కేంద్రంలో 3 షిఫ్ట్ లకు మొత్తం ఆరుగురు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్ కుమార్‌కు మంత్రి కొడాలి నాని సూచించారు. రాష్ట్ర రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ కోవిడ్ బెడ్స్ ఏర్పాటు, ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ల కోసం అన్ని ప్రయత్నాలూ చేస్తామన్నారు. వైద్య సిబ్బంది నియామకం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజూ రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు ఇద్దరు పోలీసుల సెక్యూరిటీ ఉండేలా చూస్తామన్నారు. వైద్యుల కొరత లేకుండా చూస్తామన్నారు. డీ టైప్ సిలిండర్లను పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఇందిరాదేవి, ఆర్ఎంవో డాక్టర్ విద్యాధరి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మండలి హనుమంతరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, పాలడుగు రాంప్రసాద్, నందివాడ మండల అధ్యక్షుడు పెయ్యల ఆదాం, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నాయకులు జోగా కిషోర్, పెద్ది కిషోర్ పాల్గొన్నారు.



## తెలంగాణా మద్యం బాటిల్స్ స్వాధీనం

పెనుగంచిప్రోలు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: పెనుగంచిప్రోలు పోలీసులకు రాబడిన సమాచారం మేరకు పెనుగం చిప్రోలు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి మధు,తమ్మిశెట్టి దుర్గారావు అనే ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్టం, ఖమ్మం జిల్లా,బోనకల్ నుంచి 25 వేల రూపాయల విలువగల220 మద్యం బాటిల్స్ తీసుకువస్తుండగా వారిని గుర్తించి, వారి వద్ద వున్నా బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రామకృష్ణ, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ,ఉన్నతాధికరుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్టం నుంచి అక్రమ మద్యం తరలిస్తున్న వారిని ఎవరిని కూడా, వదిలిపెట్టేది లేదని,ప్రజలు దేనిని గమనించగలరని వివరించారు,ఈ సమావేశంలో ఎస్ఐ జి.రామకృష్ణ, రైటర్ వెంకటరత్నం,కానిస్టేబుల్ ఉపేంద్రకుమార్,రాజారావు,రాజు పాల్గొన్నారు.

# కోవిడ్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

**సొంత నిధులతో కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేలా కోవిడ్ కేర్ సెంటర్ లో ఏర్పాట్లు**

**అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న డా"మొం డితోక అరుణ్ కుమార్**



నందిగామ, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ రోగులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులను డా"మొండితోక అరుణ్ కుమార్ ఏర్పా టు చేసినారునందిగామ పట్టణంలోని ప్రభుత్వ ఆ సుపత్రిలో ఏర్పాటు చేస్తున్న కోవిడ్ కేర్ సెంటర్ ప్రా రంభోత్సవానికి సర్వం సిద్ధమైనట్లు వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అరు ణ్ కుమార్ తెలిపారు. మున్సిపల్ ,రెవిన్యూ అధికా రులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది తో కలిసి డాక్ట ర్అయన కోవిడ్ కేర్ సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ రోగులలో నెలకొన్న భయం, ఆందోళనలను ప్రారదోలే లా ఆసుపత్రిలోని వార్డులలో అందమైన పెయింటిం గ్స్ ,సీనరీలు, ప్రాంగణంలో గార్డెన్ ,కోవిడ్ రోగులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడా పరికరాలతో పా టు పలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ,స్థానిక శా సనసభ్యుడు డా"మొండితోక జగన్ మోహన్ రావు అన్ని శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని ,ఆక్సిజన్ సరఫరా ఏర్పాటులతో పాటు ,కోవిడ్ కేర్ సెంటర్ లో పనిచేయుటకు అవ సరమైన సిబ్బంది నియామకంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు ,రానున్న రెండు -మూడు రోజుల్లోనే కోవిడ్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నామ ని ,ప్రభుత్వ కోవిడ్ కేర్ సెంటర్ ను కార్పోరేట్ ఆసు పత్రిని తలదన్నేలా సొంత నిధులతో అన్ని వసతుల ను ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అ ధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టులో కోవిడ్ వ్యాక్సినేషన్



పొన్నూరు , మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కోర్టులో సోమవారం కోవిడ్ వ్యాక్సినేషన్ నిర్వహించారు. జడ్జి లు ఎం.సత్యకుమారి,డి.శ్రీదేవి ల ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య బృందం పాల్గొని వ్యాక్సినేషన్ జరిపారు. జ్యూడిషియల్ ఆఫిస్ సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది,పారా వాలంటీర్లు, లీగల్ వాలంటీర్లు, ప్యానల్ అడ్వొకేట్స్,తదితరులు ఈ సదుపాయాన్ని అందుకున్నట్లు అథారిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరిన్ టెన్డెంట్ కిషోర్ కుమార్, లీగల్ సర్వీసెస్ అథారిటీ రవి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## నరసరావుపేట రూరల్ ఎస్సైగా శ్రీహరి



నరసరావుపేట,మే 17, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట రూరల్ యస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన డి. శ్రీహరి , సాధారణ బదిలీలలో బాగంగా గుంటూరు రూరల్ ఎస్ బి నుండి నరసరావుపేట కు బదిలీ అయినారు.


# సర్పంచ్ లతో .. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు టెలీ కాన్ఫరెన్స్

**-కరోనా కట్టడికి చర్యలు, వైద్య సేవలపై ఆరా**

**-ఉపాధి పనులు, గ్రామాల్లో అభివృద్ధి అంశాలపై చర్చ**

**-తన వంతు సహకారం అందించేందుకు ఎంపీ స్వయంగా సర్పంచ్ లకు ఫోన్ కాల్..**

**-ఎంపీ చొరవకు హర్షం వ్యక్తం చేస్తున్న నేతలు, ప్రజలు..**




గుంటూరు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలను హత్తుకునే సంక్షేమ ఆలోచనలతో, నాయకత్వంతో అనతి కాలంలోనే మంచి నేతగా గుర్తింపు సాధించుకున్న నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు .. ప్రజా సమస్యలు తానే స్వయంగా తెలుసుకునేందుకు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. తన పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల గ్రామాల్లోని సమస్యలు తెలుసుకనేందుకు ఆయా గ్రామాల సర్పంచ్ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. మొత్తం 28 మండలాలోని సర్పంచ్ లకు తానే ఫోన్ చేసి సమస్యలు తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల సర్పంచ్ లతో ఎంపీ మాట్లాడారు. రోజుకి కొన్ని గ్రామాల చొప్పున ఈ కన్ఫరెన్స్ జరుగుతుంది. ప్రధానంగా కోవిడ్ నేపథ్యంలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై ఆరా తీస్తున్నారు. కరోనా పాజిటివ్ వచ్చిన వారికి వైద్య పరంగా అందుతున్న సేవల గురించి, కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకుంటున్నారు. వారికి తన వంతు సహకారాన్ని ఎంపీ అందిస్తున్నారు. కరోనా బాధితులకు బెడ్లు అందేలా చొరవ చూపుతున్నారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడే లా చూడాలని సర్పంచ్ లకు సూచిస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు అందుతున్న పనిదినాల గురించి ఆరా తీశారు. అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని సర్పంచ్ లకు సూచించారు. అలాగే గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఇప్పటికే పలు అంశాలతో లేఖను రాసి సర్పంచ్ లకు పోస్ట్ ద్వారా అందించారు. ఇప్పుడు మరో మారు ఆయా గ్రామాల సమస్యలను తెలుసుకునేలా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయం కోసం ఎంపీ కార్యాలయం నంబర్లు.. 9392181661,9392181662, 9392181663.. సంప్రదించాలని ఎంపీ భరోసా నింపారు. ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు తీసుకుంటున్న చర్యలు, ప్రజా రంజక పాలనకు సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఎంపీ ఫోన్ చేయటం పట్ల ఊరి సమస్యలు తెలియజేయుటకు వీలు కలిగిందని, ఇటువంటి ప్రజా నేత ఎంపీ గా ఉండటం ఎంతో మేలు కలుగుతుందని సర్పంచ్ లు తమ మనోగతాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## కోవిడ్ కేర్ సెంటర్ లో ఆహారపదార్థాల పరిశీలన



పొన్నూరు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన కొవిడ్ కేర్ సెంటర్ ను పర్యవేక్షణ కమిటీ సభ్యులు సోమవారం పరిశీలించారు. కేంద్రంలో 27 మంది ఆశ్రయం పొందుతున్నారు. వీరికి ఉదయం స్వల్ప ఆహారం, మధ్యాహ్నం సాయంత్రం పౌష్టికాహారం అందజేస్తున్నారు. కరోనా బాధితులకు అందుతున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు పరిశీలించారు. అన్నీ సక్రమంగానే ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా బాధితులకు మరింత మెరుగైన సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిఈ శ్రీనివాసరావు, షేక్ నాజర్ ఉన్నారు.

## ఏపీలో మానవహక్కుల ఉల్లంఘనపై న్యాయపోరాటం: చంద్రబాబు



అమరావతి: ఏపీలో మానవహక్కుల ఉల్లంఘనపై న్యాయపోరాటం చేయాలని నిర్ణయించామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. టీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కరోనాను గాలికొదిలి కక్షసాధింపు చర్యల్లో నిమగ్నమైందని తప్పుబట్టారు. కరోనా వ్యాప్తిలో దేశం మొత్తం మీద ఏపీ రెండో స్థానానికి చేరిందన్నారు. "చివరికి కోవాగ్జిన్ టీకాకి కూడా కులం అంటగట్టారు. తమ జాడ్యాలను ప్రతిపక్షాలపై నెట్టే కుట్రను ఖండిస్తున్నాం. కరోనా, బ్లాక్ ఫంగస్ నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు లోపభూయిష్టం. కరోనా నియంత్రణలో వైఫల్యాలపై ప్రజల దృష్టిని మరల్చేందుకే అక్రమ అరెస్టులు చేస్తున్నారు. దుబారా, దోపిడీని ప్రక్కన పెట్టి కరోనా బాధితులకు వెంటనే ప్యాకేజీ ఇవ్వాలి. కొవిడ్ నియంత్రణకు వెచ్చించిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. వైసీపీ ప్రభుత్వ దమనకాండను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## అక్షర క్రమంలోనే కాదు.. అన్నింటా టాప్‌లో అనంతపురం

**- అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు, రైతులకు, విలేఖరులకు, ఫోటో గ్రాఫర్లకు, మెకానిక్, టెక్నీషియన్లను, ఆటో డ్రైవర్లకు చనిపోతే పారితోషకం ఇవ్వాలి**

**- గౌతమ్ బుద్ధా కార్మిక సమాఖ్య డిమాండ్**

అనంతపురం, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో 3380 పాజిటివ్ కేసులతో అనంతపురం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మంచానికి ముగ్గురు రోగులతో నిండి ఉన్నవి. ఆసుపత్రి పడకలన్నీ భర్తీ కావడంతో ఆసుపత్రి ఆవరణంలో టెంట్ల క్రింద కుర్చీలలో, ఈజీ చైర్లల్లో రోగులకు వసతి కల్పిస్తూ వైద్య సేవలందిస్తున్నారు. జిల్లాలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ఉప సంచాలకులుగా పనిచేస్తున్న సుబ్బారాయుడు గారు సర్వజన ఆసుపత్రిలో పడకలు లేక సరియైన సమయంలో వైద్యం అందక మృతి చెందారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి. జిల్లా కలెక్టరు గారు ఈ తతంగానికి బాధ్యుల్ని చేస్తూ ఇద్దరు డాక్టర్లను సస్పెండు చేయడం, ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఇద్దరు హెడ్ నర్సులకు ఛార్జ్ మెమో ఇవ్వడం జరిగింది. ఆసుపత్రిలో వైద్యుల కొరత, నర్సులు, పారా మెడికల్ మరియు ల్యాబ్ అసిస్టెంట్ల కొరత ఉన్నప్పుడు సిబ్బందిని యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేసుకోవాలి. మైల్డ్ సింటమ్స్ ఉన్న రోగులను హౌస్ ఐసోలేషన్ కు లేదా ప్రభుత్వ అధీనంలో ఉన్న కోవిడ్ కేర్ సెంటర్లకు తరలించి వారి ఆరోగ్య మరియు ఆహార విషయాల్లో దృష్టి పెడితే మంచిది. చాల మంది రోగులు సుదూర ప్రాంతాల నుండి అనంతపురం నగరానికి రాకుండా నిలవరించవచ్చు. జిల్లా కేంద్రంలో వెలసిన అన్ని ప్రైవేటు నర్సింగ్ హోమ్స్ లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు, కడప, బళ్లారి, టుంకూర్ జిల్లాలకు చెందిన రోగులు అత్యధికంగా ఉంటున్నారు. ఇక కోవిడ్ బారిన పడి చనిపోతున్న వారు అత్యధికంగా ఉంటున్నారు. ఆక్సిజన్ అందక చనిపోయిన వారు పదుల సంఖ్యలలో ఉంటున్నా వారికి పారితోషకం అందదం లేదు. కావున సత్వరమే అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు, రైతులు, చిన్న వ్యాపారస్తులు, మెకానిక్లు, చనిపోతే ప్రభుత్వం తగిన పారితోషకం ఇవ్వాలని గౌతమ బుద్ధ కార్మిక సమాఖ్య గౌరవ అధ్యక్షులు డాక్టరు సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బి. నాగేంద్ర ప్రసాద్, బి. దామోదర, భువన్, తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## కరోనా బాధితుల జాగ్రత్తగా చూసుకోండి :తెనాలి సబ్ కలెక్టర్ మయూరి అశోక్



పొన్నూరు, మే 17, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా బాధితులను జాగ్రత్తగా చూసుకోవాలని అధికారులకు తెనాలి సబ్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. స్థానిక నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ ను ఆయన సోమవారం ఆకస్మిక తనికీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తులకు వైద్య సేవలు క్రమం తప్పకుండా అందించాలన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లో, నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పాజిటివ్ వ్యక్తులకు పౌష్టికాహారం అందించాలని చెప్పారు. కోవిడ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న పాజిటివ్ వ్యక్తులతో సబ్ కలెక్టర్ మాట్లాడి వారికి వస్తున్న భోజనం, వైద్య సేవలసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పొన్నూరు లోని ప్రభుత్వ వైద్యశాలల్లో, నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పాజిటివ్ వ్యక్తులకు అధికారులు అందిస్తున్న పౌష్టికాహారం, వైద్య సేవల పై సబ్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాల ను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మనాభుడు, నోడల్ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు,డి.టి కేశవ నారాయణ, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ నాగవేణి, ఆర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రచ్చ బండ... గుడి బండ



విజయవాడ, మే 17,:నరసాపురం పార్లమెంటు సభ్యుడు రఘురామకృష్ణంరాజు తనంతట తానే కష్టాలు కొని తెచ్చుకున్నారు. ఒక ఎంపీ ఎలా వ్యవహరించకూడదో ఆయన గత కొన్నాళ్లుగా అలా వ్యవహరించారు. వైసీపీలో ఉన్న 22 మంది పార్లమెంటు సభ్యుల్లో రఘురామకృష్ణంరాజు ఒకరు. ఆయనకంటూ పార్టీలో ప్రత్యేకత ఏమీ లేదు. కానీ రఘురామకృష్ణంరాజు మాత్రం తొలి నుంచి తనకు ప్రయారిటీ కావాలని ఆశించారు. అదే ఆయనకు ఇబ్బందిగా మారింది.సమావేశాల్లో జగన్ ను చిన్న వయసువాడిగా చూడటం, ఏక వచనంతో సంభోదించడం వంటివి రఘురామకృష్ణంరాజుకు చేటు తెచ్చాయంటున్నారు. ఇదే జగన్ కు, ఆయనకు మధ్య గ్యాప్ పెంచింది. ఇక వరసగా వైసీపీ అధినాయకత్వం ఆదేశాలకు విరుద్ధంగా బీజేపీ పెద్దలను కలవడం కూడా రఘురామకృష్ణంరాజుకు ఇబ్బందికరంగా మారింది. అప్పటి నుంచే వైసీపీ ఆయనను కొంత దూరం పెడుతున్నట్లు అనిపించింది. అప్పటికీ రఘురామ కృష్ణంరాజు గమనించలేదు. తనను తాను పెద్ద నాయకుడిగా ఫీలయిపోయారు. ఫలితంగా ఆయనపై అనర్హత వేటు వేయాలని వైసీపీ నేతలు స్పీకర్ కు పిటీషన్ వేశారు. ఇక అప్పటి నుంచి రచ్చ బండ పేరుతో రఘురామకృష్ణం రాజు రోజూ యాగీ యాగీ చేస్తున్నారు. తొలినాళ్లలో జగన్ కు కొంత అనుకూలంగా ఉన్నప్పటికీ రానురాను పార్టీ అధినేతపైనే విమర్శలు ప్రారంభించారు. పార్టీ పేరుపైన కూడా ఆయన ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజులుగా రఘురామకృష్ణం రాజు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. జగన్ తో పాటు ఆయన సామాజికవర్గంపైన కూడా దాడిని మొదలుపెట్టారు. దీనికి తోడు జగన్ బెయిల్ ను రద్దు చేయాలని సీబీఐ కోర్టులో పిటీషన్ వేశారు. ఇదంతా ముఖ్యమంత్రి జగన్ కు ఆగ్రహం తెప్పించకుండా ఎలా ఉంటుందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. ఎంపీగా, క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వాడినని మర్చిపోయి రఘురామకృష్ణంరాజు దిగజారి వ్యవహరించారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఆయన రచ్చబండ కబుర్లు విన్నవారికి ఎవరికైనా ఆయన అరెస్ట్ పెద్దగా ఆశ్చర్యం కలిగించదు.

జగన్‌కు ఇబ్బందులేనా. .నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ జగన్ కు ఇబ్బందికరంగా మారనుందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ తో జగన్ తాత్కాలికంగా ఆనందం పొందవచ్చేమో కాని రానున్న కాలంలో న్యాయస్థానాల పరంగా ఇబ్బందులు ఎదురవుతాయం టున్నారు. రఘురామ కృష్ణంరాజు ను అరెస్ట్ చేయించి జగన్ తనంతట తానే ఇబ్బందులు కొని తెచ్చుకున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రఘురామ కృష్ణంరాజు జగన్ బెయిల్ ను రద్దు చేయా?లని కోరుతూ పిటీషన్ వేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉండటంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని రఘురామ కృష్ణంరాజు తన బెయిల్ పిటీషన్ లో పేర్కొన్నారు. అయితే తన బెయిల్ ను రద్దు చేయాలని పిటీషన్ వేసిన రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ చేయడంతో న్యాయపరంగా సీబీఐ కోర్టులో జగన్ కు చిక్కులు తప్పవని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ తాత్కాలికమే. ఆయన బెయిల్ పై బయటకు వచ్చే అవకాశం ఉంది. ఆయనకు ప్రత్యేకంగా పోయేదేమీ లేదు. బయటకు వచ్చిన తర్వాత రఘురామ కృష్ణంరాజు మరింత రెచ్చిపోయే అవకాశముంది. ఇక రోజు వైసీపీ నేతలు ఆయనకు కౌంటర్లు ఇవ్వాల్సి ఉంది. కానీ జగన్ కు మాత్రం అలా కాదు. తాను బెయిల్ ను రద్దు చేయాలని పిటీషన్ వేసినందునే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని రేపు సీబీఐ కోర్టులో రఘురామ కృష్ణంరాజు వాదించే అవకాశముంది.సాక్షులను, తన ప్రత్యర్థులను జగన్ ప్రభావితం చేయడం, బెదిరించడం వంటి వాటికి రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ ఉదాహరణ అంటూ ఆయన న్యాయవాదులు వాదించవచ్చు. ఇది న్యాయపరంగా జగన్ కు ఇబ్బందులేనంటున్నారు. బెయిల్ పిటీషన్ రద్దు చేసిన వారిపైనే కేసులు నమోదు చేస్తే ఇక సాక్షులను జగన్ ఎందుకు ప్రభావం చేయరన్న ప్రశ్న సహజంగానే తలెత్తుంది. అందుకే న్యాయనిపుణులు మాత్రం రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ ఆయన కన్నా జగన్ కు ఇబ్బందులు తెచ్చి పెడతాయంటున్నారు.

## ఆ రెండు రత్నాలపైనే ఆశ

విజయవాడ, మే 17,:ఎప్పుడు ఎన్నికలు జరిగినా మాదే విజయం! మాకే ప్రజలు మొగ్గు చూపుతారు".. ఇదీ వైసీపీ నేతలను ఎవరిని కదిలించినా వినిపిస్తున్న మాట. మరి దీనికి కారణం ఏంటి ? అని ఎవరైనా అడిగితే.. మేం అమలు చేస్తున్న నవరత్నాలేనని వారు బదులిస్తున్నారు.కానీ, వాస్తవానికి ముఖ్యమంత్రి జగన్ మాత్రం నవరత్నాలకన్నా.. కూడా రెండే రెండు రత్నాలను ఆయన నమ్ముకున్నట్టు తాజాగా జరిగిన పరిణామాలను బట్టి తెలుస్తోంది. ప్రస్తుతం జగన్ అనుకూల మీడియాలో ఈ రెండు విషయాలపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. ఈ రెండు రత్నాలే.. ఇటీవల మునిసిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసేందుకు దోహద పడ్డాయని కూడా విశ్లేషిస్తున్నారు.ఔను. పింఛన్లు అనే తొలిరత్నం వైసీపీకి అపరసంజీవనిగా పనిచేస్తోందని అంటున్నారు. నిజానికి పింఛన్లు.. గతంలో వైఎస్ ఇచ్చారు. తర్వాత .. చంద్రబాబు సైతం కొనసాగించారు. పెంచారు కూడా. కానీ.. వైసీపీ సర్కారు విషయంలో మాత్రం ఇది ఒక మేలిమి రత్నంగా ఎందుకు మారింది? అంటే.. నేరుగా ఇంటికే తీసుకువెళ్లి ఇవ్వడం.. అది కూడా ఉదయం ఇంకా పొద్దు పొడవకముందుగానే 5 గంటలకే తలుపు తట్టి మరీ.. పింఛన్లు ఇవ్వడం వంటివి మహిళల్లోను, వృద్ధుల్లోనూ సానుకూలతను భారీ ఎత్తున పెంచాయి. గతంలో అయితే.. పింఛను తీసుకునేందుకు వారు ఆఫీస్‌లకు వెళ్తే.. ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తారో తెలియని పరిస్థితి. ఈ క్రమంలో కూలి పనులకు వెళ్లేవారు సైతం ఆ రోజు పనులు పోగొట్టుకున్న పరిస్థితి కూడా ఉంది. కానీ, ఇప్పుడు ఇంటికే తెచ్చి ఇవ్వడం వల్లవారు.. జగన్ కు జై కొడుతున్నారు.పింఛన్ల తర్వాత.. ప్రజలు ఎక్కువగా జగన్ ప్రభుత్వం వైపు మొగ్గు చూపించడానికి దోహదపడుతున్న కీలక పథకం అమ్మ ఒడి! ఇది ప్రభుత్వం చేయించిన సర్వేల్లోనూ స్పష్టంగా తెలిసింది. ప్రతి తల్లి బ్యాంకు అకౌంటులోనూ 15 వేల రూపాయలను జనవరిలో ఇస్తుండడం బాగా వర్కవుట్ అవుతోంది. దీనివల్ల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, అప్పులు తీర్చుకునేందుకు, చిన్నారులకు మంచి సౌకర్యాలు కల్పించేందుకు అవకాశంగా మారింది.నెలనెలా ఇస్తున్న పింఛన్లకు తోడు ఏడాదికి ఒకసారి ఇస్తున్న ఈ నిధులు పేదల కు వరంగా మారాయి. దీంతో మహిళలు ఎక్కువగా జగన్ సర్కారు ఇచ్చే అమ్మ ఒడి కోసం ఏటా జనవరి రాగానే పండగ కోసం ఎదురు చూస్తున్నట్టుగా ఎదురు చూస్తున్నారు. ఈ పథకం కూడా జగన్ ప్రభుత్వానికి మైలు రాయిగా మారిందనే విశ్లేషణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఈ రెండు రత్నాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం వచ్చే ఏడాది మరింతగా వీటిని పెంచాలని నిర్ణయించుకుంది.

# వైసీపీ, బీజేపీ మధ్య గ్యాప్ పెరిగిందా...?

న్యూఢిల్లీ, మే 17, :రాజకీయాల్లో సాగినంతసేపే మిత్రులు. అంతవరకే సైలెంట్ గా ఉంటారు. ఏ మాత్రం అవకాశం దొరికినా లోకేషన్ చేంజ్ అనేస్తారు. ఏపీలో రాజకీయాలు చూసుకుంటే రెండు బలమైన ప్రాంతీయ పార్టీలు ప్రస్తుతానికి మోడీకి జై కొడుతున్నాయి. అయితే ఇందులో ఉండ్రాళ్ల మీద భక్తి తప్ప మోడీ సార్ మీద ఎవరికీ అసలైన భక్తి లేదూ అనే అంటారు. మోడీకి ఎదురు చెప్పకపోవడం వెనక చంద్రబాబు, జగన్ లకు ఎవరి రీజన్లు వారికి ఉన్నాయి. అయితే ఇలాగే ఎల్లకాలమూ ఉంటుందని ఎవరూ చెప్పలేరు. మోడీ కి దేశంలో క్రేజ్ తగ్గుతోంది అని జనం నాడి బయటపడిన నాడు అర్జంటుగా క్యాంపులు కూడా మారిపోతాయనే అంటున్నారు.అటు చంద్రబాబు గురించి ముందుగా చెప్పుకుంటే ఆయనకు జాతీయ స్థాయి నాయకులతో పరిచయాలు చాలానే ఉన్నాయి. 2019 ఎన్నికల వేళ విపక్ష నేతలను అందరినీ కలిపే అనుసంధానంగా ఆయన నిలిచారు. అంతకు రెండు దశాబ్దాల ముందు కూడా దేశ రాజకీయాలను మలుపు తిప్పిన చరిత్ర చంద్రబాబుకు ఉంది. అలా కనుక చూస్తే బాబు ఇపుడు దేశ రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నారు అని చెప్పాలి. ఆయనది ఏపీలో ఒంటరి పోరుగా ఉంది. జగన్ ని బలంగా ఢీ కొట్టాలంటే అటు బీజేపీ దారిలోకైనా వెళ్ళాలి, లేదా ఆయనకు వ్యతిరేకత ఎక్కువగా ఉంటే యాంటీ మోడీ క్యాంప్ లో మళ్ళీ యాక్టివ్ కావాలి అన్నదే బాబు ఆలోచనగా ఉంది. తాజాగా కరోనా విషయంలో బాబు మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎవరూ జాతి ప్రయోజనాలకు తాకట్టుపెట్టకూడదు అంటూ హాట్ కామెంట్స్ చేశారు. జగన్ ని విమర్శించాలి అనుకుంటే బాబు నేరుగా ఆయన పేరు వాడేస్తారు. కానీ ఆయన ఈ మాట అంటూ జాతి అన్నారు. మరి ఆ విధంగా చూస్తే మోడీ మీద ఇన్‌డైరెక్ట్ కామెంట్ అనే పరిశీలకులు అంటున్నారు.ఇక జగన్ ని దేశంలో ఎదుగుతున్న నేతగా జాతీయ స్థాయిలో విపక్ష నేతలు చూస్తున్నారు. ఆయన మరిన్ని సార్లు సీఎం గా కూడా ఏపీకి ఉంటారు అని కూడా అంచనా వేస్తున్నారు. పైగా ఆయనకు ఏపీ తప్ప జాతీయ రాజకీయాల మీద పెద్దగా ఆసక్తి లేదు అన్నది తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ లాంటి వారు గమనించారు. అందుకే రేపటి రోజున తాము ప్రధాని పీఠానికి పోటీ పడితే జగన్ మద్దతు అవసరం అనే ఆమె ఆ మధ్యన జగన్ కి లేఖ రాశారు అని అంటారు. ఇక అనేక మంది ఇతర విపక్ష నేతలకు కూడా జగన్ కచ్చితమైన రాజకీయ విధానాల పట్ల నమ్మకం ఉంది అని చెబుతారు. దాంతో జగన్ కి యాంటీ మోడీ క్యాంప్ లో వెయిట్ ఇస్తారు అని ప్రచారం అవుతోంది. ఇదిలా ఉంటే తాజాగా జరిగిన ఒక మీడియా చర్చా గోష్టిలో వైసీపీ నేత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ యాంటీ బీజేపీ శిబిరం ఏర్పాటు అయ్యే అవకాశాలు దేశంలో ఉన్నాయని అభిప్రాయపడడం విశేషం. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చేస్తాయి అని కూడా ఆయన అంచనా వేస్తున్నారు. మరి ఆయన జగన్ మనసెరిగిన నేతగా కూడా చెబుతారు. ఆ విధంగా ఆలోచిస్తే బీజేపీ నుంచి యాంటీ మోడీ క్యాంప్ వైపుగా వైసీపీ ఆలోచనలు సాగుతున్నాయా అన్న చర్చ కూడా వస్తోంది. ఈ మధ్యన తరచుగా బీజేపీ మీద వైసీపీ మంత్రులు కూడా బాణాలు ఎక్కుపెడుతున్నారు. గట్టిగా కామెంట్స్ చేస్తున్నారు. ఇవన్నీ కనుక ఆలోచిస్తే వైసీపీ కూడా జాతీయ రాజకీయాల్లో తనదైన రూట్ తీసుకుంటుంది అన్న చర్చ అయితే ఉంది మరి.

# సోము ఇక మాజీయేనా..?



రాజమండ్రి, మే 17, :రాజకీయాల్లో ఎపుడేం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. బద్ధ శత్రువులు శాశ్వత మిత్రులూ ఎవరూ ఉండరని అంటారు. ఇదిలా ఉంటే యాంటీ చంద్రబాబు స్లోగన్ తో ఏపీ బీజేపీ పీఠమెక్కిన సోము వీర్రాజు ఏడాదిగా కొనసాగుతున్నారు. అయితే ఆయన నాయకత్వాన ఏపీ బీజేపీలో మెరుపులూ వెలుగులూ ఏమీ లేవు. ఇంకా చెప్పాలంటే పార్టీ కురచ అయిపోయింది. ఉన్న వారే కొద్ది మంది అనుకుంటే వారిలో కూడా మెజారిటీ సైలెంట్ అయిపోయారు. ఇక మిత్రపక్షం జనసేనతో కూడా విభేదాలు వచ్చేశాయి. ఇవన్నీ చూసిన తరువాత సోము వీర్రాజు నాయకత్వం మీద సగటు కాషాయ కార్యకర్తకు కూడా వెగటు పుడుతుంది అంటే తప్పేమీ కాదేమో.కన్నా లక్ష్మీ నారాయణ ఏపీలో టీడీపీతో భుజం కలిపారు. వారు మాటలనే తన నోట పలికించారు. ఆ టైమ్ లో బీజేపీ టీడీపీ రెండు పార్టీలు అన్న భావన కూడా ఎవరికీ కలగనంతగా కన్నా కథ నడిపించారు అంటారు. మొత్తానికి బీజేపీలో ఆయన్ని తప్పించి సోము వీర్రాజుకు బాధ్యతలు అప్పగించారు. అసలైన ఆరెస్సెస్ కార్యకర్త నెత్తికెత్తుకున్న పార్టీ ఎంతలా ఎత్తిగిల్లాలి. కానీ బీజేపీ నానాటికీ ఏపీలో దిగనారిపోతోంది. పైగా ఒకే సమయంలో అటు టీడీపీ, ఇటు వైసీపీలతో పోరాడే శక్తియుక్తులు సోము వీర్రాజుకు లేవు అంటున్నారు. అందువల్ల ఆయన కూడా టీడీపీ రూటు లోకే వస్తున్నారా అన్న చర్చ అయితే గట్టిగా పార్టీలో ఉంది.సోము వీర్రాజు బీజేపీ ప్రెసిడెంట్ కాకముందూ అయిన కొత్తల్లో కూడా కేంద్రానికి బీజేపీకి ఏపీ రాజధాని విషయంలో ఎటువంటి సంబంధం లేదు అని గట్టిగా చెప్పుకొచ్చేవారు. రాజధాని ఎక్కడైనా పెట్టుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అంటూ అవుట్ రేటెడ్ గా వైసీపీ విధానాలను సపోర్ట్ చేసేవారు. అయితే తరువాత రోజుల్లో ఆయన మెల్లగా అమరావతి రాజధాని కాదని మేమెప్పుడూ అనలేదే అంటూ మధ్యస్థ రాగాలు ఆలపించారు. ఇపుడు చివరిగా ఆయన బాబు కు కోరస్ అయిపోయారు. జై అమరావతి అని గట్టిగానే మాట్లాడుతున్నారు. అమరావతినే రాజధానిగా ఉంచాలన్నది మొదటి నుంచి మా విధానం అని కూడా చెబుతున్నారు.ఎవరు కాదన్నా కూడా ఏపీ బీజేపీలో బలమైన కమ్మ సమాజికవర్గం పెత్తనం గట్టిగానే ఉంది. సోము వీర్రాజు వారితో ఢీ కొట్టినా ఉపయోగం లేకుండా పోతోంది. ఆ వర్గం సైలెంట్ గా ఉన్నా తెర వెనక చేయాల్సింది చేస్తున్నారు అంటున్నారు. ఇక సోము వీర్రాజు ని మాజీ ప్రెసిడెంట్ చేసే పని కూడా బీజేపీలో జోరుగా సాగుతోంది అన్నది టాక్. మరి ఈ సమయంలో సోము బాబు వైపునకు వస్తారా అన్నదే చర్చ. టీడీపీకి కావాల్సింది తమకు అనుకూలురైన వారు కాషాయ జెండా పట్టడం. సోము వీర్రాజు టీడీపీనే ప్రధమ శత్రువుగా నిన్నటి దాకా చెప్పుకొచ్చారు. ఇపుడు మాత్రం ఆయన టీడీపీని తిట్టడం తగ్గించేశారు. వైసీపీ మీద కత్తులు దూస్తున్నారు. మరి ఇదేమైనా సోము వీర్రాజు కొత్త వ్యూహమా అన్నదే కాషాయం పార్టీలో చర్చ. ఒకవేళ సోము వీర్రాజు ప్రో టీడీపీ అన్నా కూడా బీజేపీ హై కమాండ్ ఆయన్ని కొనసాగిస్తుందా అన్నది కూడా మరో ప్రశ్న. అయితే బీజేపీకి ఏపీలో ఎదగాలనుకుంటే టీడీపీ సాయం కావాలి అనుకుంటే మాత్రం బాబుకు తాళం కొట్టే వారే ప్రెసిడెంట్లుగా ఉండాలి. బహుశా పై వారి మనసులోని మాటను తెలుసుకునే సోము వీర్రాజు ఇలా చేస్తున్నారా అన్నది డౌట్.


# వసంతకు సామాజిక ఒత్తిడి



విజచవాడ, మే 17,:మనోడు సైలెంట్ అయ్యాడే.. ఎక్కడా నోరెత్తడం లేదుగా!" ఇదీ .. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేల మధ్య సాగుతున్న చిన్న గుసగుస. ఇంతకీ ఎవరు..? ఎందుకు మౌనంగా ఉన్నాడు? అనేది నిజంగానే చర్చనీయాంశంగా ఉన్నాయి. విషయంలోకి వెళ్తే.. రాజకీయాల్లో సామాజిక వర్గాలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. గత ఎన్నికల్లో సామాజిక వర్గాల ప్రభావం వల్లే ఓటు బ్యాంకు చాలా మటుకు చీలిపోయిందనే విశ్లేషణలు ఉన్నాయి. దీంతో వచ్చే ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకును.. తమ సామాజిక వర్గాలను కాపాడుకునేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఇక, ఈ క్రమంలోనే సామాజిక వర్గాలు ఆగ్రహం చెందుతాయని గమనించిన విషయాల జోలికి ఎమ్మెల్యేలు ఎవరూ కూడా దృష్టి పెట్టడం లేదు. ఇలాంటి ఘటనే కృష్ణాజిల్లా మైలవరం ఎమ్మెల్యే కూడా చేస్తున్నారు. ఇక్కడ నుంచి ఓడిపోయిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏకంగా ఆయన జగన్ విషయంలో తప్పు చేశారని, మార్ఫింగ్ వీడియోలను ప్రదర్శించి జగన్ ఇమేజ్‌కు డ్యామేజీ కలిగించే ప్రయత్నం చేశారని అభియోగం మోపారు. దీంతో కోర్టును ఆశ్రయించిన ఉమా .. కొంతమేరకు అరెస్టు చేయకుండా రిలీఫ్ సాధించారు.అయితే.. ఏకంగా సీఎం జగన్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ మాజీ మంత్రి దేవినేనిపై ఇక్కడ నుంచి గెలిచిన వైసీపీ నాయకుడు వసంత కృష్ణ ప్రసాద్ పన్నెత్తు మాట అనలేదు. కనీసం ఒక్క విమర్శ కూడా చేయలేదు. అయితే.. ఇదే విషయంపై అధిష్టానం కూడా సీరియస్ అయినప్పటికీ.. ఆయన మాత్రం మౌనం పాటించారు. దీనికి కారణంఏంటి? అనే విషయంపై వైసీపీ ఎమ్మెల్యేల మధ్య చర్చ నడిచింది. గత ఎన్నికల్లో కమ్మ సామాజిక వర్గం వసంతవైపు నడిచింది. ఇది దేవినేనిని తీవ్ర విఘాతం కలిగించింది. దీంతో ఇప్పుడు కమ్మ వర్గాన్ని తిరిగి తనవైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారు.ఈ సమయంలో తాను మళ్లీ కమ్మ వర్గానికి చెందిన దేవినేనిపై విమర్శలు చేసి..ఆయనపై కామెంట్లు చేస్తే.. ఈ వర్గానికి కోపం వస్తుందని భావించిన వసంత కృష్ణప్రసాద్.. తనకు ఈ విషయం తెలియనట్టే ఉన్నారు. కానీ.. పార్టీలో ఒక కట్టుబాటు ఉంది. నాయకులను విమర్శిస్తే.. పట్టించుకున్నా, పట్టించుకోకపోయి?. ముఖ్యమంత్రి జగన్ ను ఎవరు విమర్శించినా.. వైసీపీ నాయకులు ఎట్టి పరిస్థితిలోనూ ఊరుకోరు. మరి అలాంటిది వసంత కృష్ణ ప్రసాద్ ఎందుకు మౌనంగా ఉన్నారు? అనేది వైసీపీ నేతల మధ్య సాగుతున్న చర్చ. ఆయన తన వర్గాన్ని దూరం చేసుకోవడం ఇష్టంలేక.. దేవినేని వర్గంలో ఉన్న కమ్మ సామాజిక వర్గం ఆగ్రహానికి గురికాకుండా చూసుకునేందుకు మాత్రమే ఇలా చేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. మరి అధిష్టానం వసంత కృష్ణ ప్రసాద్ ను ఎలా అర్థం చేసుకుంటుందో చూడాలి



## 60 ప్లస్ లో దేనికీ భయపడని ఏకైక డేర్ డెవిల్ హీరో



కొన్నిటికి గట్స్ ఉండాలి. అలాంటి గట్స్ ఉన్న ఏకైక టాలీవుడ్ సీనియర్ హీరోగా ఆయన పేరు మార్మోగుతోంది. అసలు ఊపిరాడనివ్వని ఇంతటి కల్లోలంలో ఆయన మాత్రం 60 ప్లస్ ఏజ్ లో అస్సలు దేనికీ భయపడక వరుసగా సినిమాల షూటింగులకు ప్లాన్ చేస్తున్నారు. పైగా స్వదేశంలోనే కాదు విదేశాలకు వెళతారట. చూస్తుంటే ఆయన గట్స్ ని కొనియాడకుండా ఉండలేం. అసలే కోవిడ్ దెబ్బకు 30లోపు వాళ్లే ఒణుకుతుంటే.. ఆయన ఈ 60 ప్లస్ ఏజ్ లో సాహసాలే చేస్తున్నారు. ఇంతకుముందు మొదటి వేవ్ లోనూ ఇలాగే చేశారు. ఇంతకీ ఎవరాయన? అంటే .. ఇంకెవరు.. ది గ్రేట్ కింగ్.. అక్కినేని నాగార్జున. మొదటి వేవ్ లో వైల్డ్ డాగ్ షూటింగులో పాల్గొన్న నాగార్జున ఇప్పుడు ప్రవీణ్ సత్తారు సినిమా కోసం విదేశాలకు వెళుతున్నారట. జూన్ రెండో వారంలోనే షూటింగ్ అని తెలిసి నిశ్చేష్టులవుతున్నారంతా. దేశంలో రోజువారీ కేసులు 3 లక్షలకు పైగా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో సన్నివేశం ప్రమాదకరంగానే ఉంది. కానీ నాగార్జున తన చిత్రం షూటింగ్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. కేవలం రెండు వారాలలోనే షూట్ స్టార్ట్ కానుంది. ఈ చిత్రం మొదటి షెడ్యూల్ గత వారం ఫిబ్రవరిలో ప్రారంభమై హైదరాబాద్ – గోవాలో పూర్తి చేసేశారు. రెండవ షెడ్యూల్ ను మొదలెట్టేస్తున్నారు. ఏదేమైనా నాగార్జున భారీ రిస్క్ తీసుకుంటున్నారు. భారీ సిబ్బంది నడుమ ఆయన షాట్ లో పాల్గొనడం చాలా రిస్కీ. అసలే కోవిడ్ గాల్లో ఎక్కువ సమయం ఉంటుందన్న నివేదిక అంతే దడ పుట్టిస్తోంది. అందుకే ఇంత వేగంగా ఈ వైరస్ సోకుతోందన్న రిపోర్టులు ఉన్నాయి. కానీ కింగ్ ఇలాంటి సాహసం చేయడం సరైనదేనా అన్నది పునరాలోచించుకోవాలని అభిమానులు సూచిస్తున్నారు. రాజశేఖర్ తో గరుడ వేగ తెరకక్కించి బ్లాక్ బస్టర్ కొట్టిన ప్రవీణ్ సత్తారు నాగార్జునను పవర్ ఫుల్ గా చూపిస్తున్నారు. లెవంథ్ అవర్ వెబ్ సిరీస్ తోనూ ఆయన పేరు తెచ్చుకున్నారు.

## బిగ్ డెసిషన్ తీసుకున్న 'వకీల్ సాబ్' డైరెక్టర్..?



డైరెక్టర్ వేణు శ్రీరామ్ 'వకీల్ సాబ్' సినిమాతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయాడు. 'ఓ మై ఫ్రెండ్' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు.. అది ఫ్లాప్ అవడంతో ఆరేళ్ళ పాటు అవకాశాలకు దూరం అయ్యాడు. అయితే 'ఎంసీఏ' సినిమాతో మంచి సక్సెస్ అందుకున్న వేణు.. అల్లు అర్జున్ తో 'ఐకాన్' ప్రాజెక్ట్ ప్రకటించారు. అనివార్య కారణాల వల్ల అది సెట్స్ పైకి వెళ్ళనప్పటికీ.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా చేసే ఛాన్స్ అందుకున్నాడు. 'పింక్' రీమేక్ ని పవన్ కు తగ్గట్లుగా మార్పులు చేసి 'వకీల్ సాబ్' తో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ పదేళ్లలో శ్రీరామ్ వేణు చేసిన మూడు సినిమాలు కూడా దిల్ రాజు ప్రొడక్షన్ లోనే అవడం గమనార్హం. 'వకీల్ సాబ్' సక్సెస్ తర్వాత వేణు శ్రీరామ్ నెక్స్ట్ చేయబోయే సినిమా 'ఐకాన్' అని దిల్ రాజు అనౌన్స్ చేశాడు. వేణు సైతం ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తదుపరి సినిమాలో హీరో ఎవరో చెప్పనప్పటికీ.. 'ఐకాన్' మీదే వర్క్ చేయబోతున్నట్లు వెల్లడించారు. అయితే ఫిల్మ్ సర్కిల్స్ లో తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం దిల్ రాజు కాంపౌండ్ నుంచి వేణు శ్రీరామ్ బయటకు రావాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. 'వకీల్ సాబ్' చిత్రానికి మంత్లీ సాలరీ తీసుకొని వర్క్ చేసిన వేణు.. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలపై అసంతృప్తిగా ఉన్నాడట. ఈ క్రమంలోనే రీసెంటుగా ఓ స్టార్ హీరోని కలిసి స్క్రిప్ట్ నెరేట్ చేశాడని టాక్ వినిపిస్తోంది. నిజానికి 'వకీల్ సాబ్' తర్వాత వేణు శ్రీరామ్ కు వరుస క్రేజీ ఆఫర్లు తలుపుతట్టాయి. ఈ మధ్య డైరెక్టర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పెద్ద నిర్మాణ సంస్థల నుంచి ఆఫర్స్ వస్తున్నాయి.. కాకపోతే అడ్వాన్సులు ఎవరి దగ్గర తీసుకోలేదు.. దిల్ రాజు బ్యానర్ లోనే కాకుండా ఇతర ప్రొడక్షన్ హౌస్ లలో కూడా సినిమాలు చేయడానికి రెడీగా ఉన్నానని చెప్పాడు. ఈ నేపథ్యంలో వేణు ప్రస్తుతం రెండు పెద్ద నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నారట. పరిస్థితులు చక్కబడిన తర్వాత వేణు శ్రీరామ్ తదుపరి ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన ఉంటుందని టాక్. ఇందులో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# నిజ జీవిత పాత్రనే తెరపైనా పోషించిందట



రకుల్ టాలీవుడ్ కోలీవుడ్ తో పాటు బాలీవుడ్ ని విడిచిపెట్టకుండా కెరీర్ బండిని నడిపించేస్తున్న సంగతి తెలిసిందే. అన్ని భాషల అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంటోంది. ప్రస్తుతం ఈ పంజాబీ బ్యూటీ నటించిన సర్దార్ కా గ్రాండ్సన్ ఓటీటీలో రిలీజవుతోంది. తన అమ్మమ్మ కోరికను నెరవేర్చాలని కోరుకునే కుర్రాడి కథ ఇది అర్జున్ కపూర్ పోషించిన అమ్రీక్ పాత్ర ఆసక్తికరంగా ఉంటుందట. ఈ చిత్రం మే 18న నెట్ ఫ్లిక్స్ లో విడుదల కానుంది. అయితే ఇందులో రకుల్ ఎలాంటి పాత్రలో నటించింది? తనకు పేరొస్తుందా? అంటే.. అవుననే కాన్ఫిడెన్స్ ని వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో తన నిజజీవిత పాత్రనే తెరపై చూపించారట. రాధగా కనిపిస్తానని.. రాధ వాకింగ్ టాకింగ్ టైమ్ టేబుల్ టైప్ అని చెప్పింది. ఆర్గనైజ్డ్ గా జీవించే అమ్మాయి పాత్ర అది. నిజ జీవితంలో ఎలా ఉంటుందో అదే పాత్రను తెరపై పోషించిందట. దర్శకులు కాశ్వీ (నాయర్) ఆ పాత్రను వివరించినప్పుడు.. రాధగా రకుల్ అయితేనే బావుంటుందని అన్నారట. నిజజీవితంలోనూ నేను టైమ్ విషయంలో సమయస్ఫూర్తితో ఉంటాను. చేసే పనుల్ని క్రమబద్ధంగా చేయడానికి ఇష్టపడతాను. రాధ పాత్రతో చాలా సంబంధం కలిగి ఉన్నాను.. అని తెలిపారు. వైష్ణవ్ తేజ్ – క్రిష్ కాంబినేషన్ మూవీలో రకుల్ ఓ విలేజీ గాళ్ పాత్రను పోషించిన సంగతి తెలిసిందే.

## క్రాక్ దర్శకుడితో మరోసారి సలార్ బ్యూటీ..?



టాలీవుడ్ నటసింహం నందమూరి బాలయ్య ప్రస్తుతం మాస్ డైరెక్టర్ బోయపాటి శీనుతో భారీ యాక్షన్ 'అఖండ' మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్నటువంటి ఈ సినిమా పై ఇప్పటికే నందమూరి అభిమానులలో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఎందుకంటే ఇదివరకే బాలయ్య – బోయపాటి కాంబోలో సింహా లెజెండ్ సినిమాలు భారీ కమర్షియల్ హిట్స్ అయ్యాయి. అయితే ఇప్పుడు ఈ సక్సెస్ ఫుల్ కాంబో హ్యాట్రిక్ హిట్ కొడతారని నమ్మకంతో ఉన్నారు ఫ్యాన్స్. ఈ సినిమాలో బాలయ్య డ్యూయెల్ రోల్ చేస్తుండగా త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్. ఇదిలా ఉండగా.. ఈ సినిమా తర్వాత బాలయ్య తదుపరి సినిమా గురించి సినీవర్గాలలో చర్చలు నడుస్తున్నాయి. ఇదివరకే తెలిపినట్లుగా ఈ ఏడాది క్రాక్ మూవీతో భారీ హిట్ కొట్టిన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య సినిమా చేయబోతున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ వారు భారీ బడ్జెట్ తో కమర్షియల్ సినిమాగా బాలయ్యతో ప్లాన్ చేశారు. ఆ సినిమాకోసం దర్శకుడు గోపిచంద్ మలినేని మంచి మాస్ అంశాలతో స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం దర్శకుడు గోపీ బాలయ్య స్క్రిప్ట్ పనులలో బిజీగా ఉండగా.. సినిమా పల్నాటి ఫ్యాక్షన్ నేపథ్యంలో ఉండబోతుందని టాక్. బాలయ్య అఖండ మూవీ పూర్తి అయిపోగానే గోపితో సినిమా పట్టాలెక్కుతుంది. అయితే ప్రస్తుతం ఈ సినిమాలో బాలయ్య సరసన నటించబోయే హీరోయిన్ గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. కొన్నిరోజులుగా స్టార్ హీరోయిన్ శృతిహాసన్ పేరు విపరీతంగా వినిపిస్తుంది. పరిస్థితి చూస్తుంటే బాలయ్య సినిమాలో శృతి ఖరారు అయినట్లుగా సినీవర్గాలలో వార్తలు వినిపిస్తున్నాయి. డైరెక్టర్ గోపీచంద్ తో ఇదివరకు శృతిహాసన్.. బలుపు – క్రాక్ సినిమాలు చేసింది. అవి రెండు కూడా సూపర్ హిట్స్. అయితే ఇప్పుడు ముచ్చటగా మూడోసారి గోపీచంద్ శృతిని ఒప్పించాడని టాక్. మరి ఈ వార్త పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## 'బంగార్రాజు'లో చైతూ జోడిగా సమంత?



అందం .. అభినయం కలిసి తమకి మంచి పేరు ఏదైనా ఉంటే బాగుంటుందని భావించి బాగా ఆలోచించి పెట్టుకున్న పేరే సమంత. తెలుగు .. తమిళ భాషల్లో సమంత చాలా తక్కువ సమయంలో స్టార్ డమ్ ను అందుకుంది. ఈ రెండు భాషల్లో స్టార్ హీరోలందరినీ చుట్టబెట్టేసింది. అలాంటి సమంత .. వివాహానికి ముందు వరకూ తన జోరును చూపిస్తూ వచ్చింది. 'రంగస్థలం' సినిమా తరువాత చైతూ జోడీగా చేసిన 'మజిలీ'ని పక్కన పెడితే యూ టర్న్ .. ఓబేబీ .. జాను వంటి నాయిక ప్రధానమైన పాత్రలను చేస్తూ వెళ్లింది. ఒక్క 'జాను' మినహా మిగతా సినిమాలు మంచి వసూళ్లను రాబట్టాయి. అలాంటి సమంత ప్రస్తుతం 'శాకుంతలం' సినిమా చేస్తోంది. కరోనా ఉద్ధృతి తగ్గిన తరువాత ఆమె సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలోనే 'బంగార్రాజు' సినిమాకి సంబంధించి కూడా ఆమె పేరు వినిపిస్తోంది. నాగార్జున కథానాయకుడిగా ఆయన సొంత బ్యానర్లో కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో 'బంగార్రాజు' సినిమా రూపొందనుంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సినిమాలో నాగార్జున సరసన నాయికగా రమ్యకృష్ణ కనిపించనుంది. ఇక వీరి కొడుకు పాత్రలో నాగచైతన్య నటించనున్నట్టు వార్తలు వచ్చాయి. నాగచైతన్య భార్య పాత్రలో సమంత కనిపించనుందనే టాక్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. వీరి తనయుడిగా అఖిల్ నటించనున్నాడు. అంటే ఒక రకంగా నాగ్ ఫ్యామిలీ దాదాపు కవర్ అవుతుందన్న మాట. ఫ్యామిలీ సినిమా కావడం .. చైతూ భార్య పాత్ర కావడం వలన సమంత ఓకే చెప్పిందని అంటున్నారు. ఇందులో వాస్తవమెంతన్నది చూడాలి మరి. త్వరలోనే ఈ సినిమాను పట్టాలెక్కించే దిశగా సన్నాహాలు జరుగుతున్నాయి.

# సుకుమార్ డేర్ ను మెచ్చుకోవాల్సిందే



అల్లు అర్జున్ తో పుష్ప సినిమాను తెరకెక్కిస్తున్న సుకుమార్ ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా ఒక సినిమాను రూపొందించబోతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమా కాస్త ఆలస్యం అవుతుంది. పుష్ప సినిమా ను రెండు పార్ట్ లు గా విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కనుక విజయ్ దేవరకొండ హీరోగా సుకుమార్ సినిమా కాస్త ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. అయినా కూడా హీరోయిన్ విషయంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విజయ్ దేవరకొండకు జోడీగా ఈ సినిమాలో కృతి సనన్ ను ఎంపిక చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. సుకుమార్ ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపాడనే వార్తలు మీడియా సర్కిల్స్ లో చక్కర్లు కొడుతున్నాయి. 2014 లో మహేష్ బాబుతో సుకుమార్ తెరకెక్కించిన '1 నేనొక్కడినే' సినిమాలో కృతి సనన్ నటించిన విషయం తెల్సిందే. ఆ తర్వాత టాలీవుడ్ లో దోచెయ్ సినిమాలో నటించింది. రెండు సినిమాలు నిరాశ పర్చడంతో గత అయిదు ఆరు సంవత్సరాలుగా పూర్తిగా బాలీవుడ్ కే పరిమితం అయ్యింది. ప్రస్తుతం ప్రభాస్ బాలీవుడ్ లో నటిస్తున్న ఆదిపురుష్ సినిమా లో కృతి సనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగు ప్రేక్షకుల ముందుకు చాలా రోజుల తర్వాత రాబోతున్న కృతి సనన్ ఆ తర్వాత కూడా వరుసగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. విజయ్ దేవరకొండకు జోడీగా సుకుమార్ సినిమాలో ఈమెను ఎంపిక చేశారనేది వార్త. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన నేనొక్కడినే సినిమా నిరాశ పర్చినా అందులో నటించిన హీరోయిన్ ను మళ్లీ తన సినిమాలో నటింపజేసేందుకు సుకుమార్ సిద్దం అవ్వడం డేర్ గానే చెప్పుకోవచ్చు. సెంటిమెంట్ గురించి ఆలోచించకుండా సుకుమార్ ఆమెతో వర్క్ కు సిద్దం అవ్వడం సాహసమే అవుతుంది. రౌడీ స్టార్ తో సుక్కు చేయబోతున్న సినిమా ఎలాంటి ఫలితాన్ని దక్కించుకుంటుందో చూడాలి.

## అనుష్క మీద మనసు పారేసుకున్న బాలీవుడ్ స్టార్ హీరో..!



సూపర్' సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన స్వీటీ శెట్టి అనుష్క.. దాదాపు టాలీవుడ్ స్టార్ హీరోలందరితో నటించింది. 'అరుంధతి' 'రుద్రమదేవి' 'భాగమతి' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో స్టార్ హీరోల రేంజ్ మార్కెట్ అందుకుందీ బొమ్మాళీ. ఇక పాన్ ఇండియా లెవల్ లో రూపొందిన 'బాహుబలి' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అనుష్క. అప్పటి నుంచి సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. భారీ ఆఫర్స్ వచ్చినా ప్రాధాన్యత ఉన్న సినిమాలను మాత్రమే అంగీకరిస్తూ వస్తోంది. అయితే అనుష్క మీద బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ మనసు పారేసుకున్నట్లు బీ టౌన్ వర్గాలు చెబుతున్నాయి. ఎలాగైనా పాన్ ఇండియా స్థాయిలో తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్న అనుష్క తో నటించాలని రణ్ బీర్ తహతహలాడుతున్నాడట. రణబీర్ ప్రస్తుతం 'బ్రహ్మాస్త్ర' అనే మూవీ చేస్తున్నాడు. అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషించే ఈ సినిమా మూడు భాగాలుగా రానుంది. ఎలాగూ ఇది పాన్ ఇండియా సినిమా కాబట్టి మూడు భాగాల్లో ఏదొక భాగంలో అనుష్క ను తీసుకుంటే రణబీర్ కోరిక నెరవేరుతుందని బాంబే వర్గాల్లో ఇప్పుడు కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇకపోతే 'నిశబ్దం' సినిమా తర్వాత చాలా రోజులు గ్యాప్ తీసుకున్న అనుష్క.. యువ హీరో నవీన్ పోలిశెట్టి తో ఓ సినిమా చేయనుందని వార్తలు వస్తున్నాయి. 'రా రా కృష్ణయ్య' ఫేమ్ మహేష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని తెలుస్తోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో ఈ సినిమా రూపొందనుందని సమాచారం. కరోనా పరిస్థితులు చక్కబడిన తర్వాత ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్, జై పూలే, జై భారత్


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com